
# చైతన్యం

సామాజిక విలువల మాసపత్రిక


సెప్టెంబరు 2023

సంకల్ప బలం

రు.20/-



వినాయకచవితి శుభాకాంక్షలు


CHANDRAYAAN
Chandrayaan 3 Rover Trave
N
W
E
S
Pragyan
Rover
Shiv Shakti Point
Vikram
Lander
Scale: 50 m X 50 m
Total traverse: 101.4 m


Chandrayaan-3 Lander on the Moon
August 30, 2023



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


# చైతన్యం సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

సెప్టెంబరు 2023

సంపుటి -12 సంచిక - 12


## ఈ సంచికలో....


| | | | |
|---|---|---|---|
| సంపాదకీయం | 4 | వార్తా విశేషాలు | 34 |
| పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు | 6 | తెలుసుకో | 40 |
| పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రత్యేకతలు | 8 | ఓ వీచికా ప్రళయసంచారికా | 41 |
| పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఆయకట్టు వివరాలు | 9 | గుగ్లీ | 42 |
| దక్షిణ తెలంగాణ వరదాయని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం | 10 | పసుపు పారాణి తాంబూలం | 45 |
| ఐ ఎస్ ఆర్ వో | 27 | తిరునగరి ఉడయవర్లు | 47 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

పాఠకులకు వినాయక చవితి శుభాకాంక్షలు ప్రజలంతా వినాయకునికి పూజ చేసి, ఆయన ఆశీస్సులతో సంతోషంగా ఉండాలి.

జీ 20 సదస్సులో తొలి రోజు హైలెట్స్

భారత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జీ 20 సదస్సులో తొలి రోజు సభ్య దేశాలు పలు కీలక అంశాలపై చర్చలు జరిపాయి. 'ఢిల్లీ డిక్లరేషన్' పై ఏకాభి ప్రాయం రావడంతో పాటు ఆఫ్రికన్ యూనియన్ శాశ్వత సభ్యత్వానికి ఆమోదం వంటి అనేక విషయాలపై స్పష్టత వచ్చింది. ఇదే సమయంలో పలు సభ్య దేశాలతో భారత్ ద్వైపాక్షిక చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలో 9వ తేదీన జరిగిన సమావేశాల్లో పలు అంశాలను పరిశీలిస్తే .. 55 దేశాలు సభ్యులుగా ఉన్న ఆఫ్రికన్ యూనియన్ కు జీ 20 లో శాశ్వత సభ్యత్వం కల్పించేందుకు సభ్య దేశాలు అంగీకరించినట్లు భారత ప్రధాని మోదీ వెల్లడించారు.కీలకమైన ఆఫ్రికన్ యూనియన్ ను కూటమిలో చేర్చడాన్ని భారత్ ప్రతిపాదించగా, అందుకు సభ్యదేశాలు ఆమోదం తెలిపాయి. ఉక్రెయిన్ సంక్షోభం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో భారత అధ్యక్షతన జరిగిన సదస్సులో ఢిల్లీ డిక్లరేషన్ పై సభ్య దేశాలు ఏకతాటిపై రావడం భారత్ సాధించిన చారిత్రిక విజయమని ప్రభుత్వం భావిస్తోంది. 10వ తేదీ కూడా జీ 20 సమావేశాలు.

జీ 20 200 గంటలు .. 300 సమావేశాలు .. 15 ముసాయిదాలు .. ఢిల్లీ డిక్లరేషన్ వెనుక భారీ కసరత్తు

జీ 20 శిఖరాగ్ర సదస్సులో నేతల మధ్య కుదిరిన ఢిల్లీ డిక్లరేషన్ పై ఏకాభిప్రాయం సాధించడానికి భారత దౌత్య బృందం విశేష కృషి చేసినట్లు షేర్పా అమితాబ్ కాంత్ ఆదివారం తెలిపారు. దాదాపు 200 గంటలపాటు నిరంతర చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అదనపు కార్యదర్శులైన ఈనాం గంభీర్, కె . నాగరాజు నాయుడుతో కూడిన దౌత్య వేత్తల బృందం 300 ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు. వివాదాస్పద ఉక్రెయిన్ అంశంపై ఇతర దేశాల్లోని తమ సహచరులతో 15 ముసాయిదాలను పంచుకున్నట్లు వివరించారు. వీరందరి కృషి వల్లే జీ 20 సదస్సు తొలిరోజే నేతల మధ్య సాధ్యమైందని అన్నారు.

జీ 20 కూటమి అధ్యక్ష హోదాలో భారత్ శనివారం పెద్ద విజయాన్ని నమోదు చేసింది. పలు అంశాలపై బాగా స్వామ్య దేశాల మధ్య విభేధాలు ఉన్నప్పటికీ సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయం సాధించగలిగింది. సంయుక్త ప్రకటనలో సంబంధిత పేరాను సవరించడం ద్వారా అన్ని దేశాల మద్దతును గెలుచుకుని, శిఖరాగ్ర సదస్సులో .. అధ్యక్ష స్థానంలో ఉన్న ప్రధాని మోదీ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన చేశారు. జే20 సమావేశాలు ఎంతో విజయవంతంగా ముగిసాయి.

గవర్నర్ ఎమ్మెల్సీ పదవులకు అనర్హులు గా తిరస్కరించిన కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్

తెలంగాణా రాష్ట్ర మంత్రి మండలి నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవుల కోసం సిఫార్సు చేసిన ఇద్దరి పేర్లను తెలంగాణా గవర్నర్ తమిళిసై తిరస్కరించారు.మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ, భారాస నేత దాసోజు శ్రవణ్ ల పేర్లను ప్రభుత్వం గవర్నర్ నామినేటెడ్ కోటా కింద ఆమోదానికి పంపగా .. వారిద్దరికీ సహకార ఉద్యమం, సాహిత్యం, కళలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రావీణ్యం, అర్హత గల వ్యక్తులను మంత్రులు గా సిఫార్సు చేస్తే ... ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తామన్నారు.

రంగులు మారే ఊసరవెల్లి చీర

సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు 'నల్ల విజయ్' రంగులు మారే 30 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండితో రూపొందించిన ఊసరవెల్లి చీరను రూపొందించి ఔరా అనిపించారు. ఆరున్నర మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పు, 600 గ్రాముల బరువు ఉన్న ఈ చీర తయారీకి నెల రోజులు పట్టిందని, ఈ చీర విలువ రూ 2. లక్షలు అని విజయ్ తెలిపారు.

రూ 10 వేల కోట్లతో మూసీ పై ఎక్స్ ప్రెస్ వే

రానున్న రోజుల్లో మంచి రేవుల నుంచి ఘట్ కేసరి వరకు మూసీ మీదుగా రూ 10, 000 కోట్లతో ఓఆర్ ఆర్, విమానాశ్రయం తో ఎక్స్ ప్రెస్ వే నిర్మిస్తామని ఐటీ, పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ తెలిపారు. నగరంలో రెండో దశ నిర్మాణానికి రూ 5000 కోట్లు విడుదల చేశామన్నారు. ఇప్పటికే 30,000 ల రెండు పడకల గదుల ఇళ్లు పంపిణీ చేశామని, త్వరలో 40 వేల ఇళ్లను లబ్దిదారులకు అందిస్తామని స్పష్టం చేశారు. మూసీ ఈసీ నదులపై రూ 545 కోట్లతో వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న 14 వంతెనల నిర్మాణంలో భాగంగా ఏడూ వంతెనల పనులకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ముందుగా రూ 168 కోట్ల తో హెచ్ ఎం డీ ఏ చేపడుతున్న ఐదు వంతెనల నిర్మాణ పనులకు ఉప్పల్ భాగాయత్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 31 మురుగు నేటి శుద్ధి కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక మూసీపై సవ్యంగా రాకపోకలు సాగించేందుకు రూ 545 కోట్లతో 14 చోట్ల వంతెనల నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏడు వంతెనల పనులకు శ్రీకారం చుట్టడమే కాక వీటి కోసం గ్రీస్, ఫ్రాన్స్ దేశాల నుంచి అద్భుతమైన డిజైన్లు తప్పించినట్లు పేర్కొన్నారు. వంతెనల నిర్మాణం వాళ్ళ అనుసంధానం పెరిగి, రోడ్లపై రద్దీ తగ్గుతుందన్నారు.

చంద్రయాన్-3

ప్రపంచ దేశాలన్నిటి ముందు గర్వంగా నిలబడింది చంద్రయాన్ - 3 : 2023 జూలై 14 ఎల్ ఎం 3 ఎం 4 వాహన నౌక ద్వారా ప్రయోగించారు. చంద్రయాన్ 2 లో సాధించలేకపోయిన సాఫ్ట్ ల్యాండ్ సాధించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ రోవర్ ఉన్నాయి. ఇందులో ఆర్బిటర్ ఉండదు. ల్యాండర్ రోవర్ ను 100 కిమీ చంద్రుడి కక్ష్య

వరకు తీసుకు వెడుతుంది. చంద్రయాన్ -3 ల్యాండ్ అవ్వాలంటే 15 నిమిషాలు మాత్రం ప్రపంచం మొత్తం ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూసారు. చంద్రయాన్ --3 ఆగస్టు 23 సాయంత్రం 6 గంటలకు చంద్రుడిపై సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.

ఆగస్టు 23న అంతరిక్షంలో భారత్ తనదైన ముద్ర వేసింది. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ -- 3 దిగ్విజయంగా పని చేస్తూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచింది. చంద్రయాన్ --3 ప్రయోగించిన సుమారు 2 నెలల తరువాత ఇస్రో మరొక చారిత్రాత్మకమైన మిషన్ అంతరిక్షం-లోకి పంపేందుకు సిద్ధమైంది. అదే ఆదిత్య L 1. ఈ మిషన్ సూర్యుడికి సంబంధించిది. చంద్రయాన్ --3 చంద్రుడిపై దిగిన ఫలితాలు చూస్తుంటే ప్రపంచమే ఆశ్చర్యపోయే విషయాలు తెలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కొనసాగుతున్నా-యి. ఈ క్రమంలోనే అంతరిక్ష శాస్త్రం లో భారత దేశం మరో అసాధారణ అడుగు వేస్తూ, సూర్యుడిపై తన ఫోకస్ మళ్లించింది ఇస్రో. ఈ తరహా సూర్యుడిపై పరిశోధనకు ప్రయోగం చేపట్టడం ఇదే తొలిసారి.

ప్రయోగం విజయవంతం : స్పేస్ క్రాఫ్ట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయినట్లు ఇస్రో ప్రకటించింది.

ఆదిత్య L 1 ప్రయాణం మొదలైందని వెల్లడించింది. లాగ్రాంజియన్ పాయింట్ కి చేరుకున్న తరువాత విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనా గ్రాఫ్ సాయంతో అ క్కడ నుండి ఫోటోలు పంపింది ఆదిత్య L 1.

నాసా తరువాత ఇస్రో యే ...

నాసా తరువాత ఇస్రో యే లెగ్రాంజ్ పాయింట్1 కి చేరుకోనున్న రెండో స్పేస్ క్రాఫ్ట్ ఆదిత్య L 1. గతంలో నాసా ఈ పాయింట్ కి స్పేస్ క్రాఫ్ట్ ని పంపింది. నాలుగు నెలల తరువాత గమ్యస్థానానికి చేరుకోనుంది. L1 పాయింట్ నుంచి సూర్యుడికి సంబం-ధించిన కీలక వివరాలు సేకరించనుంది.

76 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో-- మంత్రి హరీశ్ రావు

క్షేత్ర స్థాయిలో కీలక సేవలందిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్ స్త్రీల వైద్యులు, ఏఎన్ఎంలు ప్రధాన పాత్ర పోషిస్తున్నా-రని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అభినందించారు. వ్యాధిని గుర్తించి, చికిత్స అందించడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారని తెలిపారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2014 లో 30 శాతం ఉండగా, 76. 3 శాతం డెలివరీ లు జరగడం సరికొత్త రికార్డుగా అభివర్ణించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధులు పెరిజె అవకాశం ఉన్నందున నివారణ చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.

తెలంగాణలో రూ 915 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెండు సంస్థలు యూఏఈ కి చెందిన దిగ్గజ సంస్థ నాఫ్కో రూ 700 కోట్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్ కోసం పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ ప్రకటించింది. దుబాయ్ పర్యటనలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. అగ్నిమాపక సామాగ్రి తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన దిగ్గజ సంస్థ నాఫ్కో సీఈఓ ఖాలిద్ ఆల్ ఖతిబ్, ప్రతినిధి బృందంతో కేటీఆర్ తో సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న కేటీఆర్ ప్రతిపా-దనకు నాఫ్కో కంపెనీ అంగీకారం తెలిపింది. తెలంగాణలో దిగ్గజ పోర్ట్ పోర్ట్ ఆపరేటర్ గా డీపీ వరల్డ్ సంస్థ రూ 215 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. పోర్ట్ ఆపరేటర్ గా ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉన్న డీపీ వరల్డ్ హైదరా-బాదులో తన ఇన్ లాండ్ కంటైనర్ డిపో ఆపరేషన్స్ కోసం రూ. 165 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని శనివారం తెల్లవారు ఝామున అరెస్టు చేశారు. అరెస్టుపై న్యాయవాదు-లు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. మరో వైపు సిట్ కార్యాలయంలో చంద్రబాబును సిఐడి అధికారులు దాదాపు 6 గంటలుగా విచారిస్తున్నారు. చంద్రబాబు కు విజయవాడ ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో సోమవారం 144 సెక్షన్ విధించారు. చంద్రబాబుకు రిమాండ్ విధించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సోమవారం రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చారు అచ్చెన్నాయుడు.

మన దేశం రామరాజ్యంతో అంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ... మీ చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది .

సర్వేజనా: సుఖినో భవంతు



# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు

మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం లోని కరువేనా వద్ద ఈ ప్రాజెక్టును ని-ర్మించారు. దీనికి 2015 జూన్ 11న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు శంకుస్థాపన చేశారు. జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణా నది నుంచి 70 టీఎంసీల వరద నీటిని ఎత్తి పోయడం ఈ ప్రాజె-క్టు లక్ష్యం. దీని ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు , రంగా రెడ్డి జిల్లాలో 2. 7 లక్షల ఎకరాలకు, నల్లగొండ జిల్లాలో 0. 3 లక్షల ఎకరాలకు సాగు నీ-రందుతుంది. 2023 సెప్టెంబర్ 16 న నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లా-పూర్ మండలం, నార్లాపూర్ వద్ద పాలమూరు -- రంగారెడ్డి ఎత్తి-పోతల పథకాన్ని ముఖ్యమం-త్రి కేసీఆర్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

ప్రాజెక్టు వివరాల్లోకెళితే, హైదరా-బాద్ నగరానికి తాగునీరు, పారి-శ్రామిక అవసరాలకు నీరు, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, వి-కారాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో, తాగునీరు, సాగునీరు అందించే లక్ష్యాలతో ఈ ప్రాజె-క్టును చేపట్టారు. నాగర్కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం లోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుండి నీటిని తోడి, రంగారె-డ్డి జిల్లా, కొందుర్గ్ మండలం, లక్ష్మీదేవి పల్లి వరకు పంపిస్తారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు



1. 5 టిఎంసి చొప్పున మొత్తం 90 టిఎంసి నీటిని పోయాలనేది ప్రా- జెక్టు లక్ష్యం.

సముద్ర నీటి మట్టం నుండి 269. 735మీ. ఎత్తున ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 5 అంచెల్లో ఎత్తి పోసి 670 మీ ఎత్తున ఉన్న లక్ష్మీదేవి పల్లి జలా- శయానికి నీటిని చేరుస్తారు. ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5 లిఫ్టులు, 6 జలాశయాలు నిర్మి- స్తారు.

రూ 35, 300 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టుకు 2015 జూన్ 10న తెలంగాణా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మిస్తారు. మొదటి దశలో మొత్తం -- నీటిని తరలించడాని- కి పంపుహౌస్ లు జలాశయాలు, పైపులైన్లు, కాలువలు, తాగునీటి అవసరాలు, పారిశ్రామిక అవ- సరాలు తీర్చేందుకు అవసర- మైన సదుపాయాలూ కల్పిస్తా- రు.రెండవ దశలో సాగునీటిని అందించేందుకు అవసరమైన కాలువలు, ఇతర సదుపాయాల- ను నిర్మిస్తారు.



# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రత్యేకతలు

12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 70 మండలాల్లో 1226 గ్రామాలకు తాగునీరు
సోర్స్ : శ్రీశైలం జలాశయం
లబ్ధి పొందే జిల్లాలు : 6 (నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, నారాయణ్ పేట, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ), అసెంబ్లీ నియోజకవర్గాలు : 19
ప్రతిరోజూ లిఫ్ట్ చేసే జలాలు : 2 టిఎంసిలు
లిఫ్ట్ స్టేజిలు : 5
రిజర్వాయర్లు : 6
మొత్తం నీటి నిల్వ సామర్థ్యం : 67.74 టిఎంసిలు
ఒక పంపు గరిష్ట సామర్థ్యం : 145 మెగావాట్లు
మొత్తం 34 పంపుల సామర్థ్యం : 4900 మెగావాట్లు
నీటిని లిఫ్ట్ చేసే గరిష్ట ఎత్తు : 672 మీటర్లు
సొరంగమార్గం పొడవు : 61.57 కిలోమీటర్లు
ప్రధాన కాలువల పొడవు : 915.47 కిలోమీటర్లు
తాగునీటికి వినియోగం : 7.15 టిఎంసిలు
పరిశ్రమల వినియోగానికి కేటాయింపులు : 3 టిఎంసిలు
సాగునీటి కోసం కేటాయింపులు : 75.94 టిఎంసిలు
ఏదుల పంప్ హౌజ్ వద్ద ఆసియాలోనే అతిపెద్దదైన భూగర్భ సర్జ్ పూల్ .
అత్యధిక సామర్థ్యం గల పంపుల వినియోగంలో కాళేశ్వరం రికార్డును అధిగమించి 145 మెగావాట్ల సామర్థ్యం మహా బాహుబలి మోటర్ల వినియోగం
మూడు పంప్ హౌజ్లలో 145 మె వా భారీ సామర్థ్యం కలిగిన 34 పంపులను ఏర్పాటు చేయడం ప్రపంచంలో ఇదే ప్రథమం.

**ఈ మోటార్లను దేశీయ దిగ్గజ కంపనీ, కేంద్ర ప్రభుత్వ సంస్థ బీహెచ్ఈఎల్ తయారు చేయడం విశేషం**

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు జిల్లా వారీ ఆయకట్టు వివరాలు :

| క్ర.సం | జిల్లా | ఆయకట్టు మండలాలు | ఆయకట్టు గ్రామాలు | ఆయకట్టు ఎకరాలు |
|---|---|---|---|---|
| 1 | నాగర్ కర్నూల్ | 8 | 61 | 1,03,389 |
| 2 | మహబూబ్ నగర్ | 13 | 247 | 2,35,319 |
| 3 | నారాయణ పేట | 9 | 155 | 1,60,955 |
| 4 | నల్లగొండ | 2 | 16 | 29,339 |
| 5 | రంగారెడ్డి | 20 | 330 | 3,59,047 |
| 6 | వికారాబాద్ | 18 | 417 | 3,41,951 |
| | మొత్తం | 70 | 1226 | 12,30,000 |


## జలాశయాల వివరాలు :

| క్ర.సం | జలాశయం | ఎఫ్ ఆర్ ఎల్ | నీటి నిల్వ (టిఎంసి) | ఆయకట్టు (ఎకరాలు) |
|---|---|---|---|---|
| 1 | అంజనగిరి నార్లాపూర్ గ్రామం | + 338.5 మీ | 6.40 | - |
| 2 | వీరాంజనేయ యేదుల గ్రామం | + 445 మీ | 6.55 | - |
| 3 | వెంకటాద్రి వట్టెం గ్రామం | + 542 మీ | 16.74 | 1,33,000 |
| 4 | కురుమూర్తిరాయ కరివెన గ్రామం | + 533 మీ | 19.00 | 1,82,000 |
| 5 | ఉద్దండపూర్ | + 629 మీ | 16.03 | 5,02,000 |
| 6 | కెపి లక్ష్మిదేవిపల్లి | + 670 మీ | 2.80 | 4,13,000 |
| | మొత్తం | | 67.52 | 12,30,000 |


# దక్షిణ తెలంగాణ వరదాయని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

**పాలమూరు ప్రాజెక్ట్ విషాద చరిత్ర :**

పాలమూరు జిల్లాది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక విషాద గాథ. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానిది ఒక పోరాట చరిత్ర. 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం వలన అధికంగా నష్టపోయిన జిల్లా పాలమూరు జిల్లా. ఫజల్ అలీ కమిషన్ సిఫారసుల మేరకు హైదరాబాద్ రాష్ట్రంగా కొనసాగి ఉండి ఉంటే అప్పర్ కృష్ణా, భీమా, తుంగభద్ర ఎడమ కాలువ ద్వారా దాదాపు 7 లక్షల ఎకరాలకు సాగునీరు అంది ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు వలన ఈ అవకాశం పూర్తిగా పోగొట్టు కున్న జిల్లా. పాలమూరు జిల్లా మొత్తం విస్తీర్ణం 43.73 లక్షల ఎకరాలు ఉంటే అందులో వ్యవసాయ యోగ్య మైన భూమి దాదాపు 35 లక్షల ఎకరాలు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి



సౌకర్యం ఉన్న భూమి 4.5 లక్షల ఎకరాలు మాత్రమే. ఇందులో ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందించే జూరాల, 87 వేల ఎకరాలకు బదులు 30 వేల ఎకరాలే పారే రాజోలిబండ మళ్లింపు పథకం, 2.5 లక్షల ఎకరాలకు బదులు 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే చెరువులు ఉన్నాయి. జిల్లాలో మొత్తం మీద నికరంగా దాదాపు 2 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతన్నది. ఉమ్మడి రాష్ట్ర పాలనలో సాగునీరు అందించే ఆలోచన లేని కారణంగా పాలమూరు ప్రజలకు బతుకు దెరువు కోసం వలసలే గతి అయినాయి. ప్రతి పాదిత భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు పథకాలు నిరంతరం ఫైళ్ళలో మగ్గుతూ వచ్చాయి. నల్గొండ జిల్లాలో ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల (AMRP) లిఫ్ట్ స్కీమ్ విజయవంతం అయిన తరువాత పాలమూరు ప్రజలలో కొంచెం చైతన్యం వచ్చిన కారణంగా, అప్పటికే ప్రత్యేక రాష్ట్ర సాధనకై టి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాజకీయ రంగంపైకి వచ్చిన కారణంగా 2003 లో కల్వకుర్తి , 2004 లో భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాలకు మోక్షం వచ్చింది. వైఎస్సార్ ప్రభుత్వం వీటిని జల యజ్ఞం భాగం చేసి పరిపాలన అనుమతులు మంజూరు చేసి టెండరు పిలిచింది. కానీ పది సంవత్సరాలు గడచినా కూడా ప్రాజెక్ట్ లు పూర్తి కాని స్థితి. ఈ ప్రాజెక్ట్ లన్నీ పూర్తి అయితే 8 లక్షల ఎకరాలు సాగులోనికి వచ్చి ఉండేవి. ఇంకా చాలా ప్రాంతాలు సాగుకు నోచుకోని పరిస్థితి ఉన్నది. జిల్లా గుండా కృష్ణా నది 300 కిలో మీటరు పారుతుంది. తుంగభద్ర నది కూడా ఈ జిల్లా సరిహద్దుగా పారుతుంది. అయినా జిల్లాలో ఈ దీన పరిస్థితి ఉన్నది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచిన సందర్భం లో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లు 2005 లో పాలమూరు రంగారెడ్డి



ఎత్తిపోతల పథకం రూపకల్పన చేసి అప్పటి-ఉమ్మ డి రాష్ట్రప్రభుత్రానికి 2 నివేదిక ఇస్తే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది. జిల్లా నాయకుల్లో దాన్ని పట్టించుకునే నాథుడే లేడు. 2009 ఎన్నికల ముందు సర్వేల గురించి జీ ఓ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మొఖం చాటేసి అనేక సాకులు చెప్పింది. ఇప్పటికే చాలా ఎత్తిపో తల పథకాలు వచ్చాయి కనుక వాటి పని తీరు చూసిన తరువాతే ఈ ఎత్తిపోతల పథ కాన్నీ చేపట్టటం జరుగుతుందని ఆదేశాలు ఇచ్చారు. ఈ విధంగా మొత్తం పాలమూరు, రంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధుల నోరు మూయించడం జరిగింది. దీని తరువాత, తెలంగాణ ప్రజా సంఘాలు ధర్నాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, అవగాహన సదస్సులు, కళారూపాల ద్వారా గ్రామ గ్రామాన భావ వ్యాప్తి జేశారు. ఈ ప్రజా సంఘాలతో మమేకమై తెలంగాణ రిటైర్ ఇంజనీర్లు కూడా పని చేశారు. అంతిమంగా ప్రత్యేక రాష్ట్రం వస్తే తప్ప ఈ ప్రాజెక్ట్ సాకారం కాదని ప్రజలందరికి అర్ధమైంది. పోతూ పోతూ ఎన్నికల్లో లబ్ది పొందడానికి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తుంగభద్రపై గండ్రేవుల జలాశయంలో పాటు పాలమూరు - జీ .ఓ.2013 ఆగష్టులో రంగారెడ్డి ఎత్తిపో తల పథ కానికి సర్వే నిమిత్తమై ఇచ్చింది. అయితే టెండర్ ప్రక్రియ పూర్తి కాకుండా అడ్డుకున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో అపెక్స్ కౌన్సిల్ అనుమతి కొత్త ప్రాజెక్ట్ లకు తప్పనిసరి అయినందువలన అపెక్స్ కౌన్సిల్ లో అడ్డు కోవ-



చ్చన్న ముందు చూపుతో ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కాకుండా ఆటంకాలు కలిపించారు ఉమ్మడి రాష్ట్ర పాలకులు. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం, తెలంగాణ ఉద్యమాన్నీ అణిచివేత ఉద్దేశంతో ఆ జి ఒ జారీ అయిందే తప్ప అమలు చేద్దామన్న చిత్తశుద్ధి ఉమ్మడి ప్రభుత్వానికి లేకుండింది.

**తెలంగాణ ప్రభుత్వ కృషి :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చేసిన మొదటి పని... అటక మీద దుమ్ము పట్టిపోయిన పాలమూరు రంగారెడ్డి దస్త్రాన్ని బయటకు తీసి ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వారి అధీనంలో పని చేస్తున్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ESCI) వారిచే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను తయారు చేయించడానికి 5.71 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జి ఓ నంబరు 69 ని తేదీ 1.8.2014 న జారి చేసింది. 6 నెలల తరువాత ఎస్కీ వారు తయారు చేసిన ముసాయిదా నివేదికలోని ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో ప్రభుత్వ సలహాదారు దివంగత శ్రీ ఆర్ విద్యాసాగర్ రావు, సాగునీటి శాఖ సీనియర్ ఇంజనీర్లు , రిటైర్డ్ ఇంజనీర్లు, ఎస్కీ ఇంజనీర్ లతో కూలంకషంగా సమీక్ష జరిగింది. ప్రాజెక్ట్ తొలి ప్రతి పాదనలు ఈ విధంగా ఉన్నాయి.

**ప్రాజెక్ట్ తొలి ప్రతిపాదనలు :**

1. జూరాల జలాశయం నుంచి 35 రోజుల్లో రోజుకు 2 TMC ఎత్తిపోసి మహబూబ్ నగర్ జిల్లాలో 7 లక్షలు, రంగారెడ్డి జిల్లాలో 2.7 లక్షలు, నల్గొండ జిల్లాలో 30,000 ఎకరాలు.. మొత్తం 10 లక్షల ఎక-



రాలకు సాగునీరు, జంటనగరా-లకు మరియు దారి పొడుగునా గ్రామాలకు త్రాగు నీరు, పరిశ్రమల అవసరాలకు నీరు అందించడం.

2. కోయిల్ కొండ వద్ద 76 టిఎంసిలు, గండీడ్ వద్ద 35 టిఎంసిలు, లక్ష్మీదేవిపల్లి వద్ద 10 టిఎంసిల నిల్వ సామర్థ్యం కలిగిన జలాశయాల నిర్మాణం

3. మూడు జలాశయాల్లో మొత్తం 47 గ్రామాలు, 84,400 మంది జనాభా, 16,342 ఆవాసాలు ముంపు బారిన పడుతున్నాయని తేలింది. ఎస్కీ వారి ప్రతిపాద-నలపై సమగ్ర చర్చ అనంతరం ఇంత భారీ ముంపుని తగ్గించడం ప్రభుత్వం ముందు ఒక సవాలుగ ముందుకు వచ్చింది. ఇంత భారీ ముంపును తగ్గించడానికి ప్ర-త్యామ్నాయాలు లేవా? దాంతో పాటు జూరాల జలాశయం నికర నిల్వ సామర్థ్యం 7 టిఎంసిలు మాత్రమే. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపో తల పథకంలో రోజుకు 2 టిఎంసిల నీటిని ఎత్తిపోయాల-ని ప్రతిపాదించినందున జూరాల జలాశయం నుండి ఇంత భారీగా నీటిని ఎత్తిపోయడానికి సాంకే-తికంగా, ప్రాజెక్ట్ కు నీటి లభ్యత దృష్ట్యా సాధ్యమా? అన్న ప్రశ్న-లను సమీక్షించడం జరిగింది. చిన్నదైన జూరాల జలాశయం ఇప్పటికే తన స్థాయికి మించిన భారాన్ని మోస్తున్నది. జూరాల స్వ0త ఆయకట్టు (1.04 లక్షల ఎకరాలు), భీమా ఆయకట్టు (2 లక్షల ఎకరాలు), నెట్టెంపాడు ఆయకట్టు (2 లక్షల ఎకరాలు), కోయిల్ సాగర్ ఆయకట్టు (50 వేల ఎకరాలు), మహబూబ్ నగర్ పట్టణ త్రాగునీటి అవ-సరాలు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, జూరాల జల విద్యుత్ యూనిట్ కోసం నీటి విడుదల (40 వేల క్యూసెక్కులు) తదితర



అవసరాలను అతి కష్టం మీద తీరుస్తున్నది. అంటే పాలమూరు పంపులను తిప్పాలంటే జూరాల వద్ద 50 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చినప్పుడే సాధ్యం. అందుకే ఈ చిన్న ప్రాణం పై మరొక భారీ ప్రాజెక్ట్ ని మోపడం దానిపై ఆధారపడిన ప్రాజెక్ట్ లకు అన్యాయం చేసినట్లవుతుందన్న వాదనలు సమీక్షలో ముందుకు వచ్చాయి. సర్వే ఆఫ్ ఇండియా వారి టోపో మ్యాప్స్, గూగుల్ ఎర్త్ సాఫ్ట్ వేర్, జూరాల, శ్రీశైలం వరద ప్రవాహాల గణాంకాల సాయంతో కూలంకషంగా అధ్యయనం జరిపిన తర్వాత పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ముంపుని గణనీయంగా తగ్గించగలిగే అవకాశం ఉందని, జూరాల నుండి కాక 215 TMC నిల్వ సామర్థ్యం కలిగిన శ్రీశైలం జలాశయం నుండి రోజుకు 2 టిఎంసిల నీటిని 90 రోజుల పాటు(వరద లేని రోజుల్లో కూడా) ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉందని తేలింది. కృష్ణా నదికి అటి పెద్ద ఉపనది తుంగభద్ర నీరు కూడా శ్రీశైలం జలాశయానికి చేరతాయి. ఇన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నప్పుడు ప్రాజెక్ట్ సాఫల్యతపై దృష్టి పెట్ట వలసిన అవసరం ఉన్నది. ఈ అన్నీ అంశాలను పరిగణనలోకి తీసుకొని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ డిజైన్ చెయ్యాలని ముఖ్యమంత్రి కె సి ఆర్ నిర్ణయించారు. ప్రాజెక్ట్ సమగ్ర నివేదిక తయారు చేసిన ఎన్కీ వారిని పై చర్చల ఆధారంగా శ్రీశైలం నుండి ప్రాజెక్ట్ ని రీ డిజైన్ చెయ్యమని ప్రభుత్వం ఆదేశమిచ్చింది.


ఇదే సమయంలో ఆర్ విద్యాసాగర్ రావు డిండీ(నక్కలగండి) ఎత్తిపోతల పథకంపై కూడా



చర్చ జరిగింది. నక్కలగండి ప్రతి పాదనలో కూడా ముంపు భారీగా ఉండడంతో ప్రత్యామ్నాయాలను పరిశీలించినారు. రెండు ప్రాజెక్ట్ ల నీటి సోర్స్ శ్రీశైలం జలాశయం అయినందున ఈ రెండు ప్రాజెక్ట్ లకు ఒకే ఇన్ టేక్ ద్వారా నీటిని సరఫరా చేయడం సాంకేతికంగా సాధ్యమేనని నిర్ధారణకు వచ్చారు. ఈ అంశాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని రీ డిజైన్ చెయ్యాలని ముఖ్యమంత్రి ఎస్కీ ని ఆదేశించారు. టోపో మ్యాప్ల ద్వారా, క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఇంజనీర్లు సిద్ధం చేశారు. పలుమార్లు ముఖ్యమంత్రి స్థాయిలో ఈ ప్రతిపాదనలపై చర్చలు జరిగినాయి. ఆరు నెలల సుదీర్ఘ మేధో మథనం అనంతరం తుది ప్రతిపాదనలు తయారు అయినాయి.

రీడిజైన్ తర్వాత ప్రాజెక్ట్ వివరాలు:

రీ డిజైన్ తర్వాత ప్రాజెక్ట్ ప్రతి పాదనలలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రధానమైన మార్పులు .. 1. నీటి సోర్స్ జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి మార్చడం, 2. ఆరు కొత్త జలాశయాలను ప్రతిపాదించడం, 3. ఆయకట్టు 10 లక్షల ఎకరాల నుంచి 12.30 లక్షల ఎకరాలకు పెంచడం 4. గతంలో కంటే ముంపు గణనీయంగా తగ్గించడం జరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో 7 లక్షల ఎకరాలు, రంగారెడ్డి జిల్లాలో 5 లక్షల ఎకరాలు, నల్గొండ జిల్లా లో 30 వేల ఎకరాలు.. మొత్తం 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు



అందించడానికి, మొత్తం 70 మండలాల్లో 1226 గ్రామాలకు త్రాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తుదిరూపం తీసుకున్నాయి. నార్లాపూర్ వద్ద 8.51 టిఎంసిలు, ఏదుల వద్ద 6.55 టిఎంసిలు, వట్టెం వద్ద 16.74 టిఎంసిలు, కరివెన వద్ద 17.34 టిఎంసిలు, ఉద్దండాపూర్ వద్ద 15.91 టిఎంసిలు, లక్ష్మిదేవిపల్లి వద్ద 2.80 టిఎంసిలు నిలువ సామర్థ్యం తో 6 జలాశయాలను ప్రతిపాదించారు. వీటి మొత్తం నిల్వ సామర్థ్యం 67.97 టిఎంసిలు. అన్నీ జలాశయాల్లో కలిపి ముంపు మొత్తం 49 వేల ఎకరాలు, ప్రభావితం అయ్యే గ్రామాలు 3, తండాలు 20, ఆవాసాలు 2,781 మాత్రమే. పై గణాంకాలను పరిశీలిస్తే రీ డిజైన్ తర్వాత పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ముంపు గణనీయంగా తగ్గిపోయిందని అర్థమవుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనలు ఆమోదించడంతో 5 ప్రభుత్వం జి ఒ నంబరు 105 తేదీ 10.06.2016 ద్వారా ప్రాజెక్ట్ కు రూ. 35,200 కోటాకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ కు 11.06.2015 తేదీన కరివెన గ్రామం వద్ద శంకు స్థాపన చేసిన తర్వాత ప్రాజెక్ట్ పనులను 18 ప్యాకేజీలుగా విభజించి టెండరు ఖరారు చేయడం జరిగింది. పనులు ప్రారంభమయినాయి. ప్రాజెక్ట్ పై వేసిన కోర్టు కేసుల కారణంగా పనులను రెండు దశలలో పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. మొదటి దశలో త్రాగునీటి సరఫరా పనులు,



Yedula Pumping Station Pump House-Erection of Unit

రెండో దశలో సాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్రాగునీటి సరఫరా పనులు పూర్తి అయ్యే దశకు చేరుకున్నాయి. నార్లాపూర్ పంప్ హౌజ్ లో మొదటి పంప్ (145 మెగావాట్స్ ) డ్రై రన్ కూడా ఆగస్టు 3 న విజయవంతం అయింది. సెప్టెంబర్ 16 న ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతున్నది.

**ప్రాజెక్ట్ కు నిరంతర ఆటంకాలు:**

పనులు ప్రారంభం అయినప్పటి నుంచి ప్రాజెక్ట్ వ్యతిరేకులు కోర్టుల్లో కేసులు వేసి అనేక ఆటంకాలు కల్పించడం మొదలు పెట్టారు. ఆ క్రమం లోనే జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ పనులు చేస్తున్నారని, పర్యావరణ అనుమతులు వచ్చే వరకు పనులను నిలుపుదల చేచేస్తూ సూ ఆదేశాలు ఇవ్వాలని వారు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ను కోరారు. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇంప్లీడ్ అయి ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా వాదనలు చేసింది. ఇది కొత్త ప్రాజెక్ట్ కాబట్టి విభజన చట్టం ప్రకారం అపెక్స్ కౌన్సిల్ అనుమతి పొందిన తరవాతనే ప్రాజెక్ట్ ను చేపట్టాలని వాదించింది. ఈ ప్రాజెక్ట్ కు ఉమ్మడి రాష్ట్రంలోనే 90 టిఎంసిల నీటి కేటాయింపులు చేస్తూ జీవో జారీ అయింది అని, కాబట్టి దీనిని కొత్త ప్రాజెక్ట్ గా పరిగణించడానికి వీలు



Yedula Pumping Station Pump House- Model Testing at BHEL, Bhopal

లేదని తెలంగాణ ప్రభుత్వం వాదించింది. తొలుత 1226 గ్రామాలకు, హైదరాబాద్ నగరానికి త్రాగునీటి సరఫరా కోసం ప్రాజెక్ట్ ను నిర్మిస్తున్నామని, త్రాగునీటి ప్రాజెక్ట్ లకు పర్యావరణ అనుమతుల నుంచి మినహాయింపు ఉందని, సాగునీటి పనులు మాత్రం పర్యావరణ అనుమతులు పొందిన తర్వాతనే చేపడతామని తెలంగాణ ప్రభుత్వం జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కు తెలిపింది. ట్రిబ్యునల్ అందుకు అంగీకరించి ప్రాజెక్ట్ లో త్రాగునీటి పనులు చేసుకోవడానికి అనుమతిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరిగి గ్రీన్ ట్రిబ్యునల్ లో మరో కేసు ఆంధ్రప్రదేశ్ రైతులతో వేయించి ట్రిబ్యునల్ ద్వారా ప్రాజెక్ట్ పనులకు స్టే ఆర్డర్ పొందింది. దాంతో పాటు పర్యావరణానికి హాని కలిగించి నందుకు భారీ మొత్తంలో జరిమానా కూడా వేసింది. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఆర్డర్ పై సుప్రీం కోర్టు కోర్టుకు అప్పీల్ చేసింది. అందరి వాదనలు విన్న సుప్రీం కోర్టు త్రాగునీటి సరఫరా పనులను కొనసాగించడానికి అనుమతి ఇస్తూ తీర్పు ఇచ్చింది. సాగునీటి పనులు మాత్రం పర్యావరణ అనుమతులు పొందిన 6 తరవాతనే చేపట్టాలని సూచించింది. గ్రీన్ ట్రిబ్యునల్ వేసిన జరిమానా పై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతున్నది.

కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ :

పరిస్థితులు ఈ రకంగా ఉన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం 15 జూలై 2020 న కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధులను నిర్దేశిస్తూ గజిట్ నోటిఫికేషన్ ను జారీ చేసింది. ఇందులో



రెండు నదీ బేసిన్ లలో కేంద్ర జల సంఘం నుంచి అనుమతు లు లేని ప్రాజెక్ట్ ల జాబితాను పొందు పరిచింది. అందులో కృష్ణా బేసిన్ లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కూడా చేర్చినారు. ఈ ప్రాజెక్ట్ లకు 6 నెలల్లో కేంద్ర సంస్థల నుంచి అనుమతులు పొందాలని ఆదేశమిచ్చింది. నోటిఫికేషన్ లో పేర్కొన్న ప్రాజెక్ట్ లకు కేంద్ర జల సంఘం నుంచి, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు పొందడానికి డిపిఆర్ లు సిద్ధం చేయమని ముఖ్యమంత్రి సాగునీటి శాఖను ఆదేశించారు. గోదావరి బేసిన్ లో ఇప్పటి వరకు 9 ప్రాజెక్ట్ ల డి పి ఆర్ లు సమర్పించి అనుమతుల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నది. అందు కోసం ఢిల్లీలో ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పనిచేసే ఒక కార్యాలయాన్ని నెలకొలిపింది. కృష్ణా బేసిన్ లో ఉన్న ప్రాజెక్ట్ లకు నికర జలాల కేటాయింపులు లేవు. పాలమూరు సహా అనిన ప్రాజెక్ట్ లు.. కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎలిమినేటి మాధవరెడ్డి, ఆర్ విద్యాసాగర్ రావు డిండి ..కూడా వరద జలాల కేటాయింపులు ఉన్న ప్రాజెక్ట్ లే. పాలమూరు, డిండి మినహా మిగతా మూడు ప్రాజెక్ట్ లు ఉమ్మడి రాష్ట్రం ప్రారంభించిన. వరద జలాల పై ఆధారపడిన ప్రాజెక్ట్ లకు కేంద్ర జల సంఘం కానీ, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ కానీ అనుమతులు ఇవ్వడానికి నిబంధనలు లేవు.

ప్రాజెక్ట్ కు నికర జలాల కేటాయింపులు :

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ దక్షిణ తెలంగాణకు జీవధార లాంటిది. కరువు పీడిత, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీరు,




సాగునీరు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను చేపట్టింది. కాళేశ్వరం కార్పొరేషన్ లో భాగం చేసి బ్యాంకు లోన్ ల ద్వారా నిధులు కూడా సమకూర్చింది.

అయితే కోర్టు కేసుల ఫలితంగా అనుమతులు పొందాలంటే ప్రాజెక్ట్ కు నికర జలాల కేటాయింపులు తప్పనిసరి. ప్రభుత్వం ఈ విషయంపై మేధోమథనం చేసిన అనంతరం 90 టిఎంసిల నికర జలాలను తెలంగాణ వాటా నుంచే కేటాయించుకునే అవకాశం ఉందని తేలింది. చిన్న నీటి పారుదల కోసం బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన 90 టిఎంసిల నీటిలో 45 టిఎంసిలకు మించి కృష్ణా బేసిన్ లో వినియోగం జరగడం లేదని తేలింది. ఈ నీటిని పాలమూరు ప్రాజెక్ట్ కు కేటాయించ వచ్చునని భావించడం జరిగింది. కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ రకమైన 7 సేవింగ్ ను అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కు కేటాయించుకున్నది. ఇక గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ద్వారా 80 టిఎంసిల గోదావరి జలాలను కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టా అవసరాలకు తరలించుకోవచ్చు. ఆ మేరకు కృష్ణా నీటిని నాగార్జునసాగర్ ఎగువన పోలవరం ప్రాజెక్ట్ ను కేంద్ర జల సంఘం అనుమతిచ్చిన రోజు నుంచే మహారాష్ట్ర 14 టిఎంసిలు, కర్ణాటక 21 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్ 45 టిఎంసిలను బేసిన్ లో ఉండే ఆయకట్టు అవసరాలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చు. కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కు ఈ వాటాలో కూడా కొంత నీటిని కేటాయించింది. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్ణాటక చేసు-



కున్న ఈ పునర్ కేటాయింపులను 2013 లోనే సుప్రీం కోర్టు లో సవాలు చేసింది. అప్పటి నుంచి ఈ వివాదం సుప్రీం కోర్టులో నలుగుతూ ఉన్న సమయంలోనే కేంద్ర జల సంఘం అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కు అనుమతులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా కలిపంచి ఈ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిధులు కూడా కేటాయించింది. కర్ణాటక అవలంబించిన పద్ధతిలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా, ఇంతకు ముందు పేర్కొన్నట్టు, మైనర్ ఇరిగేషన్ లో 45 టిఎంసిల సేవింగ్స్, పోలవరం నుంచి తరలించే నీటిలో ఆంధ్రప్రదేశ్ వాటా 45 టిఎంసిలు .. మొత్తం 90 టిఎంసిలను పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు పునర్ కేటాయింపులు (బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ అంతి మ తీర్పుకు లోబడి) చేస్తూ జి ఒ నంబరు 246 జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ ఈ 45 టిఎంసిల నీటిని గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం నాగార్జున సాగర్ ఎగువన బేసిన్ లో ఉండే ఆయకట్టు అవసరాలకు మాత్రమే వినియోగించాలి. రాష్ట్రవిభజన తర్వాత నాగార్జు న సాగర్ ఎగువన ఉన్నది తెలంగాణ మాత్రమే. నాగార్జునసాగర్ ఎగువన కృష్ణా బేసిన్ లో ప్రాజెక్ట్ లు కలిగి ఉన్న రాష్ట్రం తెలంగాణనే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న ప్రాజెక్ట్ లు అన్నీ కూడా బేసిన్ ఆవలకి నీటిని తరలించేవి. కాబట్టి ఈ 45 టిఎంసిల నీటిపై పూర్తి హక్కు తెలంగాణ రాష్ట్రానికే ఉన్న ది. ఈ రకమైన విశ్లేషణతో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ కు మొత్తం 90 టిఎంసిల నికర జలాలను కేటాయించి డిపిఆర్ తయారు చేసి కేంద్ర జల సంఘానికి, పర్యావరణ మంత్రిత్వ శాఖకు సెప్టెంబర్ 2022 లోనే సమర్పించడం జరిగింది. ఇదే విషయాలన్నీ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు కూడా తెలియజేయడం జరిగింది.



Yedula Pumping Station Pump House-Cistern

**పాలమూరు డిపిఆర్ పరిశీలనలో వివక్ష :**

ఆంధ్ర ప్రదేశ్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పై ప్రత్యేకమైన కేసు వేసింది. అందులో వారు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నీటి కేటాయింపుల జి ఒ పై ఆక్షేపణలు చేసినారు. అయితే ఆ నీటిలో తమకు కూడా హక్కు ఉందని కానీ, తమకు కూడా వాటా కావాలని కానీ కోరలేదు. ఎందుకంటే ఈ నీటిని నాగార్జునసాగర్ ఎగువన వాడటానికి కృష్ణా బేసిన్ లో తమకు ప్రాజెక్ట్ లు లేవని వారికి తెలుసు. కేంద్ర జల సంఘం వారు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న "న్యాయ విచారణ పరిధిలో ఉంది (Subjudice)" అన్న కారణాన్ని చూపి, తెలంగాణ వాదనలు గాని, సాక్ష్యాలు కానీ పరిగణనలోకి తీసుకోకుండా పాలమూరు ప్రాజెక్ట్ ను పరిశీలించలేమని వెనక్కి పంపుతూ లేఖ రాసింది. ఈ లేఖపై తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా స్పందించింది. కేంద్ర జల సంఘం కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్ట్ పట్ల ఒక రకంగా, తెలంగాణ పాలమూరు ప్రాజెక్ట్ పట్ల మరో రకంగా వివక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆక్షేపించింది. కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కి రాసిన లేఖలో .. కర్ణాటక రాష్ట్రం అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కు ఏ పద్ధతులు అనుసరించి తమ వాటా నుంచే నీటి కేటాయింపులు జరుపుకున్నదో అవే పద్ధతులను అనుసరించి తెలంగాణ కూడా తన వాటా నుంచే పాలమూరు ప్రాజెక్ట్ కు నికర జలాల కేటాయింపులు చేసుకున్నదని తెలిపింది. అప్పర్ భద్ర వివాదం కూడా సుప్రీంకోర్టు ముందు ఉన్నది. మరి ఇది న్యాయ విచారణ పరిధిలోని విష



**యం ఎట్లా కాకుండా పోయింది? తెలంగాణకు ఒక న్యాయం, ఇతర రాష్ట్రములకు మరో న్యాయమా? అని ప్రశ్నించింది. 2021 జూలై15 తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం.. అనుమతి లేని ప్రాజెక్ట్ ల జాబితాలో పాలమూరు-రంగారెడ్డి చేర్చారని, ఆరు నెలలలోగా అనుమతులు పొందాలని చెప్పారన్నారు. ఈ ఆదేశాల మేరకే అనుమతుల కోసం డీపి ఆర్ ను సెప్టెంబర్ 2022 లో సమర్పించినట్లు తెలిపారు. అప్పటినుంచి ఆరు నెలల్లో గా డీపిఆర్ ను పరిశీలించి, అనుమతులు ఇచ్చే బాధ్యత కేంద్రానిదేనని గుర్తు చేశారు. ఇప్పటికే 6 నెలలు కాలయాపన చేసి "న్యాయ పరిధిలోని అంశం" అని సాకు చూపించి వెనక్కి పంపడం సమంజసం కాదు కాబట్టి డిపిఆర్ ను పరిశీలించి, బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పునకు లోబడి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డి పి ఆర్ పరిశీలన కొనసాగించాలని, త్వరగా అనుమతులు మంజూరు చేసే విధంగా కేంద్ర జల సంఘాన్ని ఆదేశంచాలని కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ కుమార్ ను రాష్ట్ర సాగునీటి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర జల సంఘం లేవనెత్తిన అంశాలు అన్నిటికీ సవివరమైన సమాధానాలు సమర్పించమని రజత్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ స్పందించి పాలమూరు డి పి ఆర్ పరిశీలన కొనసాగించాలని కేంద్ర జల సంఘాన్ని ఆదేశమిచ్చింది. కేంద్ర జల సంఘం ప్రాజెక్ట్ నివేదిక పరిశీలన కొనసాస్తుంది. ఇప్పటికే ప్రాజెక్ట్ కు ఆరు అనుమతులు సాధించడం విశేషం.**

**ప్రాజెక్ట్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి**



సాధించిన అనుమతులు :

1. అటవీ అనుమతి :

ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లా లో 12.3 లక్షల ఎకరాలకు సాగు నీరు, వెయ్యికి పైగా గ్రామాలకు త్రాగు నీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ తుది అటవీ అనుమతులను మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రావణ్ కుమార్ వర్మ 25.01.19 న లేఖ రాశారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవి డివిజన్ లో ఉన్న 205.4811 హెక్టార్ల అటవీ భూమిని నీటిపారుదల శాఖకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి 2017 మే నెలలో లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనని ఫారెస్ట్ అడ్వైజరీ కమిటీ (FAC) పరిశీలించి 2018 ఏప్రిల్ నెలలో మొదటి దశ అటవీ అనుమతిని మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం విధించిన అన్న విధి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేసిన కారణంగా కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ కు తుది అటవీ అనుమతిని మంజూరు చేసింది.

2. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ(CEA) అనుమతి : తేదీ 17.03.2023

3. సెంట్రల్ సాయి ల్ & మెటీరియల్ రీసర్చ్ స్టేషన్(CSMRS) అనుమతి : తేదీ 05.06.2023

4. కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ(MoTA) అనుమతి : తేదీ 17.07.2023

5. కేంద్ర భూగర్భ జల బోర్డు (CGWB) అనుమతి : తేదీ 28.07.2023

6. పర్యావరణ అనుమతికి EAC





సిఫారసు : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతుల కోసం పబ్లిక్ హియరింగ్ జరిపి పర్యావరణ మంత్రిత్వ శాఖకు డి పి ఆర్ ను సెప్టెంబర్ 2022 లో సమర్పించడం జరిగింది. మంత్రిత్వ శాఖ వారు కోరిన విధంగా పర్యావరణ నష్టాలను అంచనా వేసి సమర్పించడం జరిగింది. జూన్ 26 న సాగునీటి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్ పర్యావరణ సలహా కమిటి ముందు సోదాహరణంగా ప్రాజెక్ట్ కరువు పీడిత, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు ఇవ్వడానికి ఉమ్మడి రాష్ట్రమే అనుమతి ఇచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నదని చెప్పారు. పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కోరినారు. ఆ తర్వాతనే సాగునీటి సరఫరా కోసం కాలువలు తవ్వగలుగుతామని వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధుల వివరణలకు సంతృప్తి చెందిన పర్యావరణ సలహా కమిటి (EAC) ప్రాజెక్ట్ కు పర్యావరణ అనుమతి జారీ చేయాలని 10.08.2023 తేదీన కేంద్ర పర్యావరణ & అటవీ మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసింది. పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి పత్రాన్ని జారీ చేయడం ఇక లాంఛనమే. పర్యావరణ అనుమతి జారీ అయినాక సాగు నీటి సరఫరా పనులు చేపట్టడానికి ఉన్న అన్ని ఆటంకాలు తొలగి పోతాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆ దిశగా సన్నాహాలు చేసుకుంటున్నది. అన్ని అడ్డంకులను అధిగమించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం కావడం శుభ సూచకం. 6 దక్షిణ తెలంగాణ జిల్లాలకు, 19 నియోజకవర్గాలకు, 70 మండలాల్లో 1226 గ్రామాలకు ప్రాజెక్టు వరదాయనిగా మారబోతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన 60 ఏండ్ల నీటి గోసకు ప్రాజెక్ట్ ఒక పరిష్కారంగా 16 సెప్టెంబర్ న జాతికి అంకితం అయింది.

# ఐ ఎస్ ఆర్ వో



ఎం ఎల్ ఎం లక్ష్మి

**ఇస్రో ఆవిర్భావం**

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ 1962లో స్థాపించబడినది. మొట్టమొదట దీని పేరు ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (INCOSPAR) గా ఉండేది. 1969 లో దీనికి ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (Indian Space Research Organisation) గా పేరు మార్చబడినది.



**మొట్టమొదటి ప్రయోగాలు**

1. మొట్టమొదటి శాటిలైట్ ఆర్యభట్ట. 1975లో సోవియట్ స్పేస్ ఏజెన్సీ ద్వారా లాంచ్ చేయబడిరది.

2. 1980-RS-1 SLV3 బోర్డు మీద లాంచ్ చేసినది. ఆ సమయంలో ఇండియా 7వ స్థానంలో ఉంది. ఆర్బిటల్ లాంచస్ లో

3. ISRO లో ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్ రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ మరియు GAGAN మరియు IRNSS(NAVIC)) శాటిలైట్ నేవిగేషన్ సిస్టమ్ ఉన్నాయి.

**చంద్రయాన్ 1.**

మొట్టమొదట 2008 లో ఇండియా 11 శాటిలైట్స్ అందులో ఇతర దేశాలవి 9 శాటిలైట్స్ తో కలిసి ప్రయోగించడం జరిగింది. చంద్రయాన్`1` 2008లో చంద్రుడిపై నీరు ఉందని కనుగొనడం జరిగింది. 2013లో చంద్రుడి ఆర్బిటల్ మిషన్ ప్రయోగించడం జరిగింది. ఇది ఆసియాలో మొట్టమొదటి స్పేస్




క్రాఫ్ట్ గా ప్రయోగించబడిం-ది. ఇండియా మొదటి దేశంగా ఉంది ఈ స్పేస్ క్రాఫ్ట్ విజయంతో`

2. చంద్రయాన్`2: 2019లో భారత్ చంద్రయాన్`2 ని ప్రయో-గించింది. 851 కోట్ల బడ్జెట్‌తో ఇది నిర్మించింది ఇస్రో. చంద్రయాన్`2 2019లో చిట్టచివర లాండింగ్ సమయంలో క్రాష్ లాండింగ్ అయి అది విజయవంతం కా-లేకపోయింది. ఆ సమయంలో మన సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రమైన ISRO ఎన్నో విమ-ర్శలు ఎదుర్కొంది. కానీ దాని నుండి నేర్చుకున్న పాఠాలతో తిరిగి 2023లో చంద్రయాన్`3 ప్రయోగానికి శ్రీకారం చుట్టింది కానీ, నిరాశ చెందలేదు. 2023 లో జూలై 14న చంద్రయాన్`3 ని ఇస్రో ప్రయోగించింది. అది ఆగస్టు 23, 2023న సాయంత్రం 6:04 ని.లకు అది విజయవంతంగా చంద్రుడు యొక్క దక్షిణ ధృవంపై అడుగు పెట్టింది. ఇది భారత్ సాధించిన అద్భుతమైన విజయంగా అభి-వర్ణించాలి. ఎందుకంటే ఇం-తవరకు ఏ దేశము చేయని సాహసం చంద్రుడి దక్షిణ ధృవం మీద అడుగుపెట్టడం.

3. ఇంతవరకు మన ఇస్రో ప్రయోగించిన శాటిలై-ట్స్ వివరాలు చూస్తే పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ PSLV. 1990లో` ఐదు ప్రయోగించి-గా 3 విజయవంతమయ్యాయి. 1990-2000 మధ్యలో ` 11 ప్ర-

యోగించగా 11 విజయవంతమయ్యాయి.

2000-2010 లో 34 ప్రయోగించగా 33 విజయవంతమయ్యాయి.

2010-2020 లో 8 ప్రయోగించగా 8 విజయవంతమయ్యాయి.

ఈ వివరాలు చూస్తే విజయవంతమైన చరిత్ర ఎక్కువగా ఉన్నది మన భారతదేశ ఇస్రో సంస్థకి అని తెలియవచ్చుచున్నది.

4. జియో సింక్రొనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్ (GSLV) (Geosynchronous Satellite Launch Vehicles)

1990-2000 సంవత్సరంలో ` 2 విజయవంతమయ్యాయి.

2000-2010 మధ్యలో 6 విజయవంతమయ్యాయి.

2010 -2020 మధ్యలో 1 విజయవంతమయింది.

5. మన ఇస్రో నుండి ఇప్పటివరకు ఇతర దేశ శాటిలైట్స్‌ను 417 లాంచ్ చేసింది. మొత్తం 34 దేశాల శాటిలైట్స్. అందులో స్పేస్ క్రాఫ్ట్ మిషన్స్-116, లాంచ్ మిషన్స్-86, స్టూడెంట్ శాటిలైట్స్-13 Reentry మిషన్స్ - 2.

ఇప్పుడు ప్రపంచ దేశాలన్నిటి ముందు గర్వంగా నిలబడిన మన భారత దేశం ప్రయోగించిన



చంద్రయాన్-3 గురించి కొన్ని విషయాలు చర్చించుకుందాం.

చంద్రయాన్-3: దీన్ని 2023 జూలై 14 ఎల్‌విఎం3 ఎం4 వాహక నౌక ద్వారా ప్రయోగించారు. చంద్రయాన్-2 లో సాధించలేకపోయిన సాఫ్ట్ ల్యాండ్ సాధించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో ప్రొపల్షన్‌మడ్యూల్, ల్యాండర్ రోవర్ ఉన్నాయి. ఇందులో ఆర్బిటర్ ఉండదు. ల్యాండర్, రోవర్‌ను 100 కిలోమీటర్లు చంద్రుడి కక్ష్య వరకు తీసుకు వెళుతుంది ప్రొపల్షన్‌మాడ్యూల్.

ల్యాండర్ పేలోడ్స్: చంద్రయాన్ నేలపై చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్ థర్మోల్ కండక్టివిటీ మరియు ఉష్ణోగ్రతలను కొలవడానికి ఉపయోగపడుతుంది.

ఐఎల్ఎస్ఏ లూనార్ సిస్మిక్ యాక్టివిటీ అనే పరికరం చంద్రుడుపై భూకంప అవకాశాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

ఎల్‌పి లాంగ్‌మీర్ ప్రోబ్ ఇది ప్లాస్మా సాంద్రతను దాని మార్పులను కనుగొనడానికి ఉపయోగిస్తుంది

నాసా: ఇందులో నాసా కూడా ఒక పరికరాన్ని అమర్చింది.ఆ పరికరం పాసివ్ లేజర్ రిట్రో రిఫ్లక్టర్ ఎర్రే

రోవర్ పేలోడ్స్: ఆల్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (AP Xs-Alpha Particle X-ray Induced Spectrometer) మరియు లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ (LIBS-Laser Induced Breakdown Spectroscope). అది దిగిన ప్రదేశంలో ఏయే పదార్థాలు

ఉన్నాయో తెలుసుకునేందుకు వీలుగా అమర్చారు. దీని ద్వారా ఆక్సిజన్, అల్యూమినియం, ఐరన్, కాల్షియం చంద్రుడిపై ఉన్నాయని ఇప్పటికే కనుగొన్నది. చంద్రయాన్ -3 ముఖ్యంగా 1.Indigenous Lander Module (LM)లాండర్ మాడ్యూల్. 2. ప్రొపల్షన్‌మాడ్యూల్ (PM) 3. రోవర్ అంటే ఇది అక్కడ పరిసరాలను అధ్యయనం చేయడానికి వీలుగా ఉండే పరికరాలతో పాటు అమర్చబడిరది. 4) ఈ చంద్రయాన్-3 చంద్రుడి దక్షిణ ధృవంపై అంటే `50డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు కూడా ఉంటాయి మరియు కొన్ని కొన్ని ప్రాంతాల్లో 252 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు కూడా ఉంటాయి. అలాంటి ఉష్ణోగ్రతలను కూడా తట్టుకునేటట్లు మరియు కొంతకాలం అంటే చంద్రుడుపై 14 రోజులపాటు వివిధ రకాల అధ్యయనాలు చేయడానికి సరిపడా ఇంధనం అమర్చి ప్రయోగించడం జరిగింది. అంతేకాదు ఇంకా ఇంధనం మిగిలి ఉన్నది కూడా. సరిపడా ఇంధనం కాకుండా అత్యధికంగా అధ్యయనానికి కూడా సరిపడా నింపి



పంపడంలో భారత్ విజయం సాధించింది. పలు దేశాలు ఇంత మొత్తంలో ఇంధనాన్ని ఏ విధంగా పంపించగలిగిదని ఆశ్చర్యానికి గురైంది? చంద్రుడు మీదకి వెళ్ళగానే ఆ యొక్క ఇంజనులలో ఇంధనం పూర్తవడం వరకే ఇంతవరకు పరిశోధనలు చేసిన వివరాలు ఉన్నాయి. 5) ఆగష్టు 1న ట్రాన్సులర్ ఆర్బిట్‌లోకి స్పేస్ క్రాఫ్ట్ ప్రవేశించింది.

ఆగష్టు 5న చంద్రయాన్-3 చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించడం.

ఆగష్టు 6, 9, 14, 16 తేదీల్లో కక్ష్యలు తగ్గించుకుంటూ దగ్గర

గా ప్రయాణం.

ఆగష్టు 17 ల్యాండర్ మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విడిపోయింది.

ఆగస్టు 18న తొలి ప్రక్రియగా వేగం తగ్గించుకుంది.

ఆగష్టు 20న రెండోసారి వేగం తగ్గించుకుంది.

ఆగష్టు 21న చంద్రయాన్-2 ఆర్బిటాల్‌తో టూవే కమ్యూనికేషన్ సాధించింది. చంద్రయాన్-3 ఆగష్టు 23 సాయంత్రం 6:04 గంటలకు చంద్రుడిపై సురక్షితంగా సాఫ్ట్ ల్యాండిరగ్ అయింది. 6. ప్రయోగం మొత్తంలో 15 నిమిషాలు మాత్రం ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశం మొత్తం ఉత్కంఠతో చూడాల్సి వచ్చింది. అదే 15 మినిట్స్ ఆఫ్ టెర్రర్. ఈ ప్రయోగం సక్సెస్ అవ్వాలంటే చంద్రుడిపై సాఫ్ట్ లాండ్ అయ్యే క్షణాలు చాలా ముఖ్యం. చంద్రుడిపై దిగడంలో సరైన ప్రదేశాన్ని ఎంచుకోవడంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సింది ల్యాండరే. దానికి శాస్త్రవేత్తలు రాసిన ఆల్‌గ్‌రిథమ్ సహకరిస్తుంది. 7) అసలు చంద్రయాన్ఃౕ3 ప్రధాన లక్ష్యాలు `3

1. చంద్రుడిపై సురక్షితం-



గా దిగడం, 2. చంద్రుడు పై రోవర్ (ప్రజ్ఞాన్) సంచరించడం 3. ల్యాండర్ విక్రం, రోవర్ ప్రజ్ఞాన్ సంచరిస్తూ అనేక రకాల పరిశోధనలు చేయడం. చంద్రయాన్-3 పూర్తి వివరాల పట్టిన పెరామీటర్ వివరాలు

1. మిషన్(ల్యాండర్ రోవర్):- లైఫ్ అండ్ వన్ లూనార్‌డే (భూమి మీద 14 రోజులు)
2.ల్యాండింగ్(ప్రైమ్):సైట్4కి.మి.I 2.4కి.మి, 69.367621దక్షిణం, 32.348126 తూర్పు.
3. సైన్స్ పేలోడ్స్: ల్యాండర్ 1.రేడియో అనాటమీ ఆఫ్ మూన్ బౌండ్ హైపర్ సెన్సిటివ్ ఐనోస్పియర్ మరియు ఎట్మాస్పియర్ 2.చంద్రాస్ సర్‌ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్ 3. ఇన్స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సిస్మిక్ యాక్టివిటి 4.లేజర్`రిట్రా రిఫ్లక్టర్ ఎర్రే 5.ఆల్ఫా పార్టికల్ ఎక్స్`రే స్పెక్ట్రోమీటర్ 6.లేజర్ ఇండ్యూస్‌డ్ బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ 7.స్పెక్ట్రో పొలసిమెట్రి ఆఫ్ హెబిటేబుల్ ప్లానెట్ ఎర్త్
4.రెండు పరికరాలు కలిపి అమర్చిన పరికరాలు: 1.ప్రొపల్షన్‌మాడ్యూల్‌లో ల్యాండర్ లాంచ్ చేయబడిరది. 2. ల్యాండర్ మాడ్యూల్ రోవర్ లోపల అమర్చబడిరది.
5.బరువు 1.ప్రొపల్షన్‌మాడ్యూల్ బరువు 2148 కెజీలు 2.ల్యాండర్ మాడ్యూల్ బరువు 1752 కెజీలు 3. మొత్తం 3900కెజీలు
6. విద్యుదుత్పత్తి 1.ప్రొపల్షన్‌మాడ్యూల్ 758వాట్స్ 2. ల్యాండర్ మాడ్యూల్ 738వాట్స్ 3. రోవర్ 50 వాట్స్
7.సమాచారం 1. ప్రొపల్షన్‌మాడ్యూల్`ఐడిఎస్‌ఎన్ తో సమాచారంలో ఉంటుంది. 2.ల్యాండర్ మాడ్యూల్`ఐడిఎస్‌ఎన్ మరియు రోవర్, చంద్రయాన్`2 ఆర్బిటార్ కూడా దీనితో లింక్ అవుతుంది. 3. రోవర్ ల్యాండర్‌తో మాత్రమే సమాచారంలో ఉంటుంది.

చంద్రయాన్-3 లో ముఖ్యమైన హీరోలు, వీరే కాకుండా వెయ్యి మందికి పైగా సైంటిస్టులు చంద్రయాన్-3 కోసం పని చేశారు.

1. యస్ సోమనాథ్ ఇస్రో చీఫ్
2. రీతూ కరిధాల్ శ్రీవాత్సవ సీనియర్ ఇస్రో సైంటిస్ట్
3. పి. వీర ముత్తు వేల్ మిషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్
4.ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్`విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్
5. ఎం శంకరన్, డైరెక్టర్`యు.ఆర్. రావు శాటిలైట్ సెంటర్
6. ఏ రాజరాజన్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణ గద్వాల్ నుండి ఇస్రోలో ఈ




మధ్యనే చేరి చంద్రయాన్-3 లో పాల్గొన్నారు. ప్రజ్ఞ శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన అమ్మాయి. ఇస్రోలో జూనియర్ సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తూ చంద్రయాన్-3 లో కూడా పనిచేశారు. చంద్రయాన్‌కు కావలసిన ఇంధనం పూర్తిగా మన దేశం నుండే సేకరించారు. అందులో భాగంగా ఏలూరుకు చెందిన ఆంధ్రా షుగర్స్ నుండి ఇధనాల్‌ను తీసుకోగా కడప నుండి చంద్రుడు ఉపరితలంలో మట్టితో సరిపోయే మట్టి దొరికింది. ఇది మొదటి అమెరికా దగ్గర ఉంది ఇస్రో అమెరికాను అడగగా వేల డాలర్లు డిమాండ్ చేయగా అంత ఖర్చు చేయలేము అని భావించిన ఇస్రో మన భారత దేశంలోనే వెదకగా కడప జిల్లాలో పొలాల్లో దొరకగా అక్కడనుండి కావలసినంత ఇసుకను ఉచితంగా ఒక రూపాయికి ఇస్రో తీసుకొని ప్రయోగించింది. చంద్రయాన్-3 లో ఉపయోగించిన ప్రతి వస్తువు భారతదేశంలో తయారు చేయబడినదే. ఏ దేశం యొక్క సహాయం కూడా తీసుకోవడం జరగలేదు. భారత్ విజయానికి కారణమైన చంద్రయాన్ 3 లో పనిచేసిన అనేకమంది సైంటిస్టులు సాధారణ పాఠశాలలో చదువుకున్నవారే. మొదటిది భారత్ దక్షిణ ధృవం పై అడుగుపెట్టిన దేశం మొదటిగా భారతం అడుగుపెట్టిన నాలుగవ దేశం భారత్. ఇంతకుముందు రష్యా అమెరికా చైనా ఎన్నోసార్లు చంద్రుడు మీదకు వెళ్లినా దక్షిణ ధృవం వైపు ఏ దేశము వెళ్లలేదు. ఎందుకంటే దక్షిణ ధృవంలో ఉష్ణోగ్రత సూర్యరశ్మి తక్కువగా ఉంటుంది. అంతటి `252 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు కూడా ఉంటాయి కొన్ని ప్రాంతాలలో. భారత్ సాహసం చేసింది. దీని వెనుక అసలు విషయం దక్షిణ ధృవంలో ఉన్న తక్కువ ఉష్ణోగ్రతకి అక్కడ ఉన్న మంచు నీరుగా మారుతుంది. భవిష్యత్తులో అక్కడ మనుషులు నివసించేందుకు ఈ నీరు ఉపయోగపడుతుంది. చంద్రయాన్-3 ప్రయోగం పూర్తయింది. ఇప్పుడు తర్వాత ఏమిటి



అనే విషయానికొస్తే చంద్రుడిపై దిగిన రోవర్ చంద్రుడు ఉపరితలంపై కదులుతుంది. అక్కడ ఫోటోలు తీసి ఇస్రో కి పంపిస్తుంది. అది అలా 14 రోజులపాటు పనిచేస్తుంది. ఈ సమయంలో ఇస్రో తనకు కావలసిన సమాచారం మొత్తం సేకరిస్తుంది తరువాత మనుషులను స్పేస్ లోకి పంపించాలని ఇస్రో భావిస్తుంది. దానికి గగనయాన్ పేరుతో ప్రయోగాలు చేస్తుంది. మనుషులను 400 కిలోమీటర్లు ఎత్తులోకి తీసుకెళ్లి అక్కడ మూడు రోజులు ఉంచుతారు. ఆ తరువాత వారిని భూమిపైకి తీసుకువస్తారు. ఇది 2024లో పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. ఇస్రోతో కలిసి పనిచేసేందుకు నాసా సుముఖంగా ఉంది. 470 కోట్లతో ఇస్రో, నాసా భాగస్వామ్యంతో నిసార్ శాటిలైట్ ప్రయోగం జరగనుంది. చంద్రయాన్ 2 ప్రయోగించినప్పుడు క్రాష్ ల్యాండ్ జరిగినప్పుడు అనేక దేశాలు విమర్శించాయి కొన్ని సానుభూతి తెలిపాయి 851 కోట్లతో చంద్రయాన్-2 ప్రయోగం జరిగింది. ఇప్పుడు ఆ విమర్శలను తిప్పుకొట్టి కేవలం 614 కోట్ల బడ్జెట్ తో అత్యంత విజయవంతంగా చంద్రయాన్-3 ప్రయోగించింది. చంద్రయాన్-2 ఫెయిలయినపుడు అప్పటి చైర్మన్ శివన్ బాధపడిన సందర్భాలు ఉన్నాయి కానీ చంద్రయాన్-2 ఆర్బిటర్ని చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని కానీ సమాచారం తెగిపోవడంతో విఫలమైందని భావన కలిగిందని వెల్లడిరచారు. ఏది ఏమైనా ఇప్పుడు చంద్రయాన్-3 విజయవంతమై అధ్యయనాలకు తెరతీసింది. చంద్రుడిపై అమెరికా 11 సార్లు, రష్యా 8 సార్లు, చైనా 3 సార్లు, ఇండియా 1 సారి అడుగు పెట్టాయి. ఇస్రో ప్రయోగాల వల్ల భారతదేశానికి ఆర్థికంగా లాభదాయకంగా ఉందా అనే విషయం ఆలోచిస్తే 9 సంవత్సరాలలో విదేశీ శాటిలైట్లను లాంచ్ చేయడం ద్వారా 3,300 కోట్లు సంపాదించింది. 424 శాటిలైట్లు ప్రయోగించింది. అందులో 389 విదేశీ శాటిలైట్లు.

# వార్తా విశేషాలు

**కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని సాగనంపేం-దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు --- ఖర్గే**




రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కెవిఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గర్జన సభకు ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమ-య్యారు. తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడితే, తన వల్లే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలను మోడీ ఎన్ని సార్లు తిడతారని, కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశానికి ఏమి చేశాయని నిలదీశారు. నెహ్రూ, పటేల్ కలిసి చిన్న చిన్న రాజ్యాలను ఏకం చేశారని గుర్తు చేశారు. 53 ఏళ్ళ పాలనలో దేశాన్ని బలోపేతం చేశామని గుర్తు చేశారు.

---

**10 గ్రామ పంచాయతీ ల తీర్మానం -- కేసీఆర్ కే మా ఓటు**



కామారెడ్డి లో సీఎం కేసీఆర్ కే ఓటేస్తామ-ని 10 గ్రామపంచాయితీల ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మాచారెడ్డి మండలం లోని ఎల్లంపేట, అంకిరెడ్డి పల్లి, నడిమి తండా, బోడగుట్ట తండా, మైసమ్మచూరు, రాజకం పేట, వడ్డెర గూడెం, గుండి తండా, దేవునిపల్లి పంచాయితీ ప్రతినిధులు ఈ మేరకు తీర్మానం ప్రతులను హైదరాబాదు-లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అందజే-శారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ... ఇంత మంది కలిసి కేసీఆర్ కు ఓటేస్తామని ఏకగ్రీ-వంగా తీర్మానాలు చేయడం అద్భుతంగా అనిపిస్తోందని అన్నారు.

## తెలంగాణాలో భారీ ఎత్తున పెట్టుబడులు ... కోకోకోలా సంస్థ

అదనపు పెట్టుబడుల ప్రణాళిక ను తాజాగా కోకోకోలా సంస్థ కేటీఆర్ కు వెల్లడించింది. తెలంగాణలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాలని కోకోకోలా సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్ తో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు జేమ్స్ మేక్ గ్రిని సమావేశమయ్యి, తమ సంస్థకు మార్కెట్ అతి పెద్ద మూడో మార్కెట్ అని , తమ కార్య కలాపాలను విస్తరించే వ్యూహంతో ముందుకు వెడుతున్నట్లు, తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్టులు జేమ్స్ వివరించారు.




తమ పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు కోకోకోలా సంస్థ నిర్ణయం తీసుకోవడం వల్ల , కేటీఆర్ ఆ స్సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణా రాష్ట్రానికి అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయనడానికి తాజాగా కోకోకోలా సంస్థ ప్రకటించిన అదనపు పెట్టుబడి సాక్ష్యం గా నిలుస్తుందని అన్నారు.

---

## యాదాద్రి లో మొదలైన పవిత్రోత్సవాలు

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన మహా దివ్య పుణ్యక్షేత్రమైన యాదాద్రి పంచ నారసింహుల ఆలయ పవిత్రోత్సవాలు పాంచారాత్రాగమ విధానాలతో మొదలయ్యాయి. దైవారాధనలో ఏవైనా పొరపాటు జరిగితే, వాటిని నివారించడానికి ఈ ఉత్సవాలను ఏటా నిర్వహిస్తారు. మూడ్రోజులుగా కొనసాగే



పవిత్రోత్సవాల నిర్వహణలో ఎలాంటి విఘ్నాలూ కలగకుండా దీవించాలంటూ, విష్వక్సేన ఆశ్వారుడిని ఆరాధిస్తూ, ప్రత్యేక పూజ చేపట్టారు. ఆది పూజగా విష్వక్సేనుడికి నిర్వహించి, వేడుకలకు అంకురార్పణ చేశారు. ఆలయ మహా ముఖ మండపంలో పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

## తెలంగాణాలో త్వరలో కమలం వికసిస్తుంది --- అమిత్ షా



కేసీఆర్ సర్కారుకు తిరోగమనం ప్రారంభమైందని, త్వరలో తెలంగాణా లో కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయని, కమలం వికసిస్తుంది కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో భారాసకు తామే ప్రత్యామ్నాయమని చెప్పుకొస్తున్న భారతీయ జనతా పార్టీ అందుకు అనుగుణంగా సత్తా చాటేలా ఖమ్మం గడ్డ నుంచి శాసన సభ ఎన్నికలకు సమరశంఖం పూరించింది. ఖమ్మం సభలో అమిత్ షా మాట్లాడుతూ 'కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి. కాంగ్రెస్ సోనియా కుటుంబం కోసం, భారాస కల్వకుంట్ల కుటుంబం కోసం  చేస్తున్నాయి. భద్రాచలం దక్షిణ కాశీగా పేరు గాంచింది.శ్రీరామ నవమికి పాలకులు వస్త్రాలు సమర్పించే  సంప్రదాయం ఉండగా, సాంప్రదాయాన్ని  కేసీఆర్ విస్మరించారు. కేసీఆర్ కారు భద్రాచలం వెడుతుంది కానీ ఆలయం వెళ్ళదు. కారు స్టీరింగ్ ఎంఐఎం నేత ఒవైసీ చెతుల్లో ఉంది . కేసీఆర్ గారూ గుర్తు పెట్టుకోండి, ఇక మీ కారు భద్రాచలం వెళ్లాల్సిన పని లేదు. త్వరలోనే భాజపా భద్రాచలం వెళ్లి పట్టువస్త్రాలు సమర్పిస్తారు, అమరవీరుల కలలను కల్లలు చేశారు, కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో సాగనంపాలి అని అమిత్ షా అన్నారు.

---

## ఎన్నికల్లో  సీఎం కాదు .. సింగిల్ డిజిట్ తెచ్చుకోండి ----- హరీష్ రావు సవాల్




ఖమ్మం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి హరీష్ రావు నూకలు మాకు చెల్లడం కాదు, తెలంగాణా ప్రజలు నూకలు తినాలని మీ మంత్రి పీయూష్ గోయల్ వెక్కిరించి నపుడే భాజపా కు ఇక్కడ నూకలు చెల్లిపోయాయి. బ్యాట్ పట్టుకోవడం చేతకాని మీ అబ్బాయికి బీసీసీ లో కీలక పదవి ఎలా వరించిందో, అందరికీ తెలుసు. అలాంటిది మీరు కుటుంబ పాలన గురించి చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.

## నిందితుడు బెయిల్ పై ఇన్ని రోజులా ! జగన్ ను ఉద్దేశించి నారాయణ వ్యాఖ్య



తెలుగు రాష్ట్రాల్లో వైకాపా, భారాస ముసుగులో భాజపా డబుల్ ఇంజన్ ప్రభుత్వమే కొనసాగు-తోందని, సీపీఐ  జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. సీపీఐ బస్సు యాత్ర గుంటూరు కు చేరుకోవడంతో ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానని చెప్పిన సీఎం జగన్ కేసులకు భయపడి ప్రధాని మోడీకి లొంగిపోయారు అని ఆరోపించారు. ఎన్నో కేసుల్లో  నిందితుడిగా ఉన్న జగన్ బెయిల్ పై బయట ఉన్నారని గుర్తు చేశారు.

---

## డబుల్ సెంచరీకి చేరువలో కందిపప్పు



తగ్గిన ఉత్పత్తి --- పెరుగుతున్న ధరలు

కందిపప్పు 200 రూ. లకి చేరువలో కిలో 180 రూ లకి చేరింది. 8 నెలల్లో 55% పెరగడంతో, ఉత్పత్తి తగ్గిపోవడం, రేషన్ కార్డులపై ఇచ్చే ఇచ్చే పంపిణీయే ఎగ్గొట్టి, కార్డు దారులే కంది పప్పు తీసుకోవట్లేదని నెపాన్ని పేదలపైకి నెట్టేస్తున్నారు. వారు కోరితే జులైలో ఇవ్వాల్సిన కందిపప్పు కూడా కలిపి, ఆగస్టు లో రెండు కిలోల చప్పున ఇస్తామన్న మంత్రి కారుమూరి నాగేశ్వ-రరావు కు అసలు ఆగస్టు లోనూ కార్డు దారులకు ఇస్తారా? మొండి చేయి చూ-పిస్తారో తెలియదు. రాష్ట్రంలో కందిపప్పు సాగు ఏటికేడు తగ్గుతోంది. ఈ ఏడాది 98 రూ నుంచి రూ 110 వరకూ ఉంది. ఈ విధంగా పెరిగితే పేద మధ్య తరగతి ప్రజలు బ్రతికేది ఎలా అని వాపోతున్నారు.

## భారతీయ వైద్యుడు రామన్ కి మెగసెసె అవార్డు



ఆసియా ఖండపు నోబుల్ బహుమతిగా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు భారతీయ వైద్యుడు ఎంపికయ్యారు. ఆసియా ఖండపు నోబుల్ బహు-మతిగా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు భారతీయ వైద్యుడు ఎంపికయ్యారు. ఎటువంటి సదుపాయాలూ లేని గ్రామీణ ప్రాయాంతంలో నివసించే క్యాన్సర్ రోగులకు విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ 'రవి కన్నన్' ను ఈ పురస్కారం వరించింది. ఈ ఏడాదికి సంబంధించిన రామన్ మెగసెసె అవార్డు విజేతలకు ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో నిర్వాహక కమిటీ ప్రకటించింది. సర్జికల్ ఆంకాలజిస్ట్ అయిన డాక్టర్ రవి కన్నన్ చెన్నై లోని అడయార్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో కీలకమైన పదవిని త్యజించి, ఈశాన్య భారత్ లోని గ్రామీణ ప్రాంత రోగులకు సేవలను అందించడం ప్రారంభించారు.

వీరికి నవంబర్ 11న మనీలాలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు.

---

## రైల్వే బోర్డుకు ప్రప్రథమంగా మహిళా సారథ్యం



రైల్వేమంత్రిత్వ శాఖలో అత్యంత కీ-లకమైన రైల్వే బోర్డు చైర్ పర్సన్. ఈ ఏడాది జనవరి 25న రైల్వే బోర్డు సభ్యురాలిగా నియమితులయ్యారు. ప్రస్తుతం బోర్డు సభ్యురాలిగా ఆపరేష-న్, బిజినెస్ డెవలప్ మెంట్ వ్యవహా-రాలు చూస్తున్నారు.ప్రస్తుత చైర్మన్ ఏకే లహోటి పదవీకాలం పూర్తికావడంతో ఆ స్థానంలో ఆమె బాధ్యతలు చేపడ-తారు.


## మద్రాస్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా మహాకవి శ్రీ శ్రీ కుమార్తె



మద్రాసు హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా జస్టిస్ నిడుమోలు మాలను సుప్రీం కోర్టు కొలీజియం కేంద్రానికి ప్రతిపాదించింది. ఆమె మహా కవి శ్రీ శ్రీ కుమార్తె . గత ఏడాది మార్చిలో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆమెతో పాటుగా మద్రాసు హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా వ్యవహరిస్తున్న జస్టిస్ ఏఏ నక్కరన్, జస్టిస్ ఎస్ . సౌందర్ , జస్టిస్ సుందర మోహన్, జస్టిస్ కె. కుమరేష్ బాబును శాశ్వత న్యాయ మూర్తులుగా నియమించడానికి కొలీజియం సిఫారసు చేసింది.

---

## 47 ఏళ్ల తర్వాత రష్యా ప్రయోగించిన లూనా --25




చంద్రుడిపై పరిశోధనల కోసం దాదాపు 47 ఏళ్ళ తరువాత ప్రయోగించిన లూనా -- 25 మిషన్ కూలిపోయిన చోట భారీ గొయ్యి ఏర్పడిందని నాసా వెల్లడించింది. గత నెల 21న రష్యా లూనా --25 ను ప్రయోగించింది కానీ జాబిల్లి దక్షిణ ధృవంపై దిగే యత్నంలో భాగంగా కొన్ని కిలోమీటర్ల ఎత్తులోనే విఫలమై కూలిపోయింది. అది కూలిన చోట దాదాపు 10 కిలోమీటర్ల వెడల్పయిన గొయ్యి పడింది. కూలిపోవడానికి కొన్ని గంటల ముందు కూడా చంద్రుడి ఫోటోలను పంపింది. దీనిపై విచారణ జరిపేందుకు రష్యా ఓ కమిషన్ ను ఏర్పాటు చేసింది.

# తెలుసుకో!



చివటం సుబ్బారావు

నువ్వు అనుకున్నది సాధించాలంటే
ముందు నీమీద నీకు ఓ నమ్మకం ఉండాలి!-
సంకల్పం కూడా ఉండాలి!

మనసు పెట్టి మక్కువతో చేయ్!
అంటూ చెప్పే కుటుంబ వ్యవస్థ ఎక్కడుంది?
పెద్దరికాలు అటకెక్కాయి
అవగాహన లేక అదృశ్యమవుతున్న
ఆమాయకపు ప్రాణులు

అనుకున్నది జరగకపోతే అంతు చూస్తున్న వింత
యువతరం
పగ ద్వేషాలతో పతనమైపోతున్న నేటి తరం

ఒకనాటి  ఉమ్మడి కుటుంబాలు నేడు ఒంటరి
కుటుంబాలు
అదుపాజ్ఞలు అంతరించి
మానవత్వం మంటగలసి
మనో ధైర్యాన్ని పారద్రోలి
బత్రుకుతున్న బంధుజనం
క్రమశిక్షణ లేని కుటుంబాల్లో క్రమం తప్పుతున్న
నేటి యువత
ఏదీ  సాధించలేని నిస్సహాయ స్థితి
సమాజాన్ని "చదువు" ఆత్మ విశ్వాసాన్ని పెంచుకో!
నువ్వు సాధించలేనిదంటూ ఏదీ ఉండదు

నీకు కావలసింది నీకు దక్కుతుంది
ఆత్మస్థైర్యం తో అడుగు ముందుకు వేయ్!
అప్పుడు నీవు ఈ ప్రపంచాన్నే జయించగలవు
యావత్ ప్రపంచం  శిరస్సు వంచి  నీకు
దాసోహం చేస్తుంది

# ఓ..వీచికా ప్రళయ సంచారికా!



గుండాల మహాలక్ష్మీ

తూరుపు వేదికపై కాంతి ప్రభంజనంలా
పెనునిశీధిలో వెండి వెన్నెల వీచికలా
రెక్కలు లేని విహంగమై సరిహద్దులు దాటింది
ఈ సందేశాత్మక ప్రచార సాధనం

కాళ్ళు లేకున్నా ఖండాలు చుట్టేను
మనస్సు ని కవ్వించే మహా మాయజాలం
ఈ రంగుల ప్రపంచం

తరం నుండి తరాలకు వారధులుగా మారి
శతాబ్దాల ఇతిహాసపు సమ్మిళితమై ఇల నిలిచెను
ఈ శబ్దతరంగాల వాయులీనాలు
మన జగతిని నడిపే ప్రగతి రథచక్రాలు

రణతంత్రపు రహస్యాలు,
రాజకీయ కుతంత్రాలు,
హత్యానేరాలు, అన్వేషణ కథనాలు,
వింతలు విశేషాలు ,ఇంపైన గానాలు
కవికోకిలల కవనాలు
ఆధ్యాత్మిక ప్రబోధాలు
ఏ మార్చే పుకారులు
ఉసుకొలిపే షికారులు

అన్నీ సృష్టిలోని మాయామోహాల అద్భుతా-
లే....
మనిషిని ఏమార్చే అనియంత్రితాలే!

సాంకేతిక రంగంలో వ్యూహాత్మక పరిమళాలే
వినోదాల పరిశ్రమలో నాటకీయ కథనాలే
నాటికలై, పలుగీతికలై పత్రికలై, పలుచిత్రిక-
లై ,
నానుతుంది ప్రతీ నోట అదియే ఈ జనం
బాట!

నాటి స్వయంవర ప్రాచుర్యం అతి
పురాతనం
నేటి అంతర్జాల ప్రాధాన్యం నిత్య నూతనం
ఇది జీవిత చదరంగంలో గెలుపు ఓటమి-
లకు చెల్లించు కట్నం
కాలచక్ర భ్రమణంలో మనసే ఓ..రంగుల
రాట్నం

హోరెత్తే గళములతో అన్నింటా ప్రచారం
నిజమేదో కానకుంటే బ్రతుకంతా విచారం

# గుగ్లీ

ఎలెక్ట్రాన్



మేనత్తగారింట పెళ్లిపిలుపు ఫోన్ ద్వారా అందుకొని దేశరాజధాని ఢిల్లీనుంచి విశాఖపట్నం వెళ్లి, కళ్యాణమంటపంకి దగ్గరలోనే ఉన్న ఓ హోటలులో దిగాం నేనూ, నా శ్రీమతి అరుణా. పెళ్లి ముహూర్తం మర్నాడుదయం. హోటల్లో నాలుగైదు గంటలు సేద తీరిన తర్వాత, సాయంత్రపు వేళ సముద్రతీరాన తిరుగులాడుతోంటే సహాధ్యాయుడు కుమార్, అతని భార్యా ఎదురయ్యారు. ఇద్దరమూ సహాధ్యాయులమని శ్రీమతులకు గోత్రనామాలు చెప్పుకొని, అటుపైన అందరమూ ఇసుకలో చతికిలబడ్డాం. నా శ్రీమతి వచ్చీరాని తెలుగులో కుమార్ భార్యతో మాట్లాడుతోంది. ఆంగ్లమాధ్యమం పాఠశాలలో చదివిన తెలుగు విద్యార్థిని కాదుకాని, ఉత్తరప్రదేశ్ వారణాసిలో పుట్టిపెరిగినది. పూర్తిపేరు అరుణా కాశ్యప్.

"యూనివర్సిటీ చదువులు పూర్తయి ఈ విశాఖ వదిలిన తర్వాత మనిద్దరం విజయవాడ రైల్వేస్టేషన్లో యాదృచ్ఛికంగా కలుసుకొని రెండేళ్ళకు పైనే అయిందనుకొంటాను? ఏమిటిలా? ఎప్పుడొచ్చారు?" కుమార్ ప్రశ్నించాడు.

"ఈ ఉదయమే దిగాం. రేపు ఉదయం వేంకటేశ్వర కళ్యాణమంటపంలో నా మేనత్తగారి ఏకైక పుత్రిక పెళ్లి. వరుడు కృష్ణ మనం చదివిన కాలంలోనే ఇక్కడే చదివాడు. నీకు తెలిసే ఉంటాడు. క్రికెట్ బాగా ఆడేవాడు. నా శ్రీమతి ఇంతవరకూ సముద్రాన్ని చూడలేదంటే కూడా తీసుకు వచ్చాను," అన్నాను.

"కృష్ణ పెళ్ళా? నాకు పిలుపందలేదే! నీకు ఆహ్వానం అందిందా?"

"మేటి క్రికెట్ ఆటగాడుగా అతనందరికీ తెలుస్తాడు. వీక్షకుల్లో కొంతమంది వీరాభిమానులకీ, అతని సహాధ్యాయులకే వ్యక్తిగతమైన పరిచయం ఉంటుంది కానీ అందరికీ కాదుకదా? కేవలం అతనికి మనం సమకాలీనులం. నాకు పిలుపు నా మేనత్త నుంచి అందింది. రాకపోతే కుదరదు అని టెలిఫోనులో బెదిరించింది. కృష్ణ గురించి నా మేనత్తగారి రెండో అబ్బాయి వంశీ చెప్పాడు."

"అతగాడు బౌండరీని దాటేలా బంతిని కొట్టినప్పుడల్లా అరచేతులు అరిగేటట్లు చప్పట్లు కొట్టిన చేతులే కదా మనందరివీ? ఆట ముగిసినవెంటనే వెళ్ళి అభినందించేవాడిని. అయినా దేవుడి పెళ్ళికి ఆహ్వానాలెందుకు? రేపు మిమ్మల్ని మేమక్కడ కలుస్తాంలే. నువ్వూ, నీతోబాటుగా నేనూ కృష్ణతో పునఃపరిచయం చేసుకోవచ్చు!" అన్నాడు.

కట్టుకొన్న గృహిణీమణులు చెంతనుండగా విశ్వవిద్యాలయపు ఆనాటి సుందరాంగిల-



ను గురించి మాట్లాడుకోవడం ఉచితంగా ఉండదు కదా! అందుకని కుమార్ ఆవైపు మాటలు మొదలు పెట్టేసరికి, రాజకీయాలవైపు దారి మళ్లించాను. ఓ గంటసేపు రాజకీయాలగురించి, మూడు రాష్ట్ర రాజధానుల ఏర్పాటుపై పొడిపొడి మాటలు మాట్లాడుకొని లేచాం. “కలుసుకొని చాలా రోజులైంది. పదండి,మాతోబాటు మేమున్నహొటలువారి మీ విశాఖభోజనం తిని వెడుదురుగాని,” అని కుమార్ దంపతుల్ని ఆహ్వానించాను. టాక్సీపిలిచి నేనూ, నా శ్రీమతీ, కుమార్ శ్రీమతి అందులోనూ, మమ్మల్ని వెంబడించి అతను తన మోటారు సైకిలుమీద హొటలు చేరుకొన్నాం. ”విశాఖ భోజనం మేము ప్రతిదినమూ తినేదే! అందుకని మీకు విశాఖభోజనానికీ, మాకు ఉత్తరాది భోజనానికి చెప్పు!”అన్నాడు కుమార్ నవ్వుతాలుగా. అలాగేనంటూ అదేపనిచేశాను. ఎనిమిదివందలకు పైచిలుకు బిల్లును చెల్లించి కుమార్ దంపతులకు ఆ రాత్రి వీడ్కోలు చెప్పాం. మర్నాడు తెల్లవారు ఝామునే లేచి కాలకృత్యాలు ముగించి, త్వరగా తయారై టాక్సీలో కళ్యాణమంటపం చేరుకొన్నాం. స్నాతకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. నా మేనత్త రెండో కొడుకు వంశీ మమ్మల్ని కుర్చీల్లో కూర్చోబెట్టి, పేపరు గ్లాసుల్లో కాఫీలు తీసుకు-



వచ్చాడు. మేనత్త వచ్చి మమ్మల్నిపలకరించి, ”వంశీ!ఇక్కడ సాయంగా ఉండడానికి పనిమనిషి రంగమ్మని పెందరాళే రమ్మని నిన్న ఒకటికి రెండు మార్లు చెప్పాను. ‘పని ఎక్కువగా ఉంటుంది, మరో ఇద్దర్ని తోడు తీసుకొని వస్తానంది.’ సరేనన్నాను. అక్కడ పెళ్లికూతురు గదిలో చిన్నా చితకా పనులు చాలా ఉన్నాయి. ఓ సారి బయట గేటుదగ్గర చూసి, వాళ్ళని రాగానే లోపలికి తీసుకురా!”అని, నా శ్రీమతి చెయ్యిపట్టుకొని పెళ్లికూతురు గదిలోకి తీసుకుపోయింది. వరుడు కృష్ణని నా మేనత్త ఆఖరి కొడుకు సాంబు పరిచయం చేశాడు. నేను కృష్ణతో కరచాలనం చేసి,”యూనివర్సిటీలో మనం సమకాలీనులం. నేను మీ క్రికెట్ విన్యాసాలను వీలున్నప్పుడల్లా తప్పక చూసేవాణ్ణి. అయితే ఎప్పుడూ వ్యక్తిగతంగా కలుసుకోవడం జరగలేదు. యిప్పుడు మీరు మా కుటుంబాలలో ఒకరిగా రావడం చాలా ఆనందదాయకం. బ్రహ్మగారు మిమ్మల్ని త్వరగా తీసుకువచ్చి, పీటలమీద కూర్చోపెట్టమని సంజ్ఞలు చేస్తున్నాడు. తర్వాత తీరుబడిగా మాట్లాడుకొందాం,” అని కృష్ణ చేయి పట్టుకొని స్నాతకం పీటలవరకూ తీసుకు పోయి, పీటలమీద కూర్చోబెట్టి, దగ్గరగా ఉన్న ఓకుర్చీలో కూర్చున్నాను. ‘ఇంటి పనిమనిషి వచ్చిందో, లేదో చూసి వస్తాను. లేకపోతే అమ్మ గొడవ చేస్తుంది,” అంటూ వంశీ బయటకు కదిలాడు. సాంబు కొంతమంది మొగపెళ్లివారికి నన్నుతన మేనమామగారి అబ్బాయినంటూ, ఉద్యోగరీత్యా దేశరాజధాని వాసినంటూ పరిచయం చేశాడు. స్నాతకపు తంతు మొదలైంది. బంధుజనాలు ఒక్కరొక్కరుగా వచ్చి కూర్చుంటున్నారు. ఇదంతా వేగయుగం. వేదమంత్రాలని కూడా లయబద్ధ రహితంగా, పీటలమీద కూర్చునే

వ్యక్తుల సహన శక్తికి పరీక్షలు పెట్టకుండా, ఆహ్వానితుల గందరగోళంలో శీఘ్రంగా చదివేసి, శుభం చెప్పగల వ్యాపార మహాబ్రహ్మలు అవతరించిన ప్రథమపాద కలియుగం. ఆర్భాటం పేరిట సంప్రదాయాల్నివెనకబల్లమీద కూర్చోబెట్టిన ఆధునిక కాలం. స్నాతకం వేగంగా ఓ అరగంటలో పూర్తయింది. కాశీయాత్రలో నా బుల్లి బావ సాంబు వరుడి చుబుకం కింద అనకాపల్లి తెల్లబెల్లంముక్క పెట్టి "గిరి దాటి బంతుల్ని కొట్టి, సన్యసించి, కాశీయాత్రకి పరుగులు తీసి ఎందుకు ప్రయాస పడ్డం కృష్ణగారూ, నాకు బావగారిగా మారిపోయి క్రికెట్ నేర్పుతూ, మా అక్కయ్య చేసే తూర్పువంటల్ని తింటూ హాయిగా ఉండకూడదూ?"అంటూ బ్రతిమలాడాడు. జనాలు గొల్లుమన్నారు. సెల్ఫోనులు మెరుపులు మెరిసాయి. నా మేనత్త పెద్ద కొడుకూ, నా పెద్దబావా అయిన శేషగిరి "పక్కనున్న భోజనశాలలో ఉపాహారాలు సిద్ధంగా ఉన్నాయి. దయచేసి అందరూ వచ్చి ఉపవాసభంగం చేయ ప్రార్థన," అని మొగపెళ్ళివారినందర్నీ లేవదీశాడు. నేనూ, నా పెదబావా దారితీస్తూ, వారికి దిశానిర్దేశం చేస్తూ భోజనశాలలో ప్రవేశించాం. వంశీ అక్కడ ధుమధుమలాడుతూ నిల్చున్నాడు. ఒక గుండ్రటి బల్లచుట్టూ ముగ్గురు మహిళా శ్రమజీవులు కూర్చుని బుర్రలు వంచుకొని టిఫిన్లు కంగారూ కంగారుగా





లాగిస్తున్నారు. వంశీ కోపానికి కారణం తెలిసింది. పెదబావ వంశీవైపు చూస్తూ కళ్ళు అడ్డంగా ఆడించాడు. వంశీ అక్కణ్ణుంచి వెళ్లిపోయాడు.పక్కనే ఉన్నమరోబల్లదగ్గర కుమార్ దంపతులు, దర్జాగా కూర్చుని పళ్ళెం నిండా నింపుకొన్న టిఫిన్లు ఆరగిస్తూ కనిపించారు. మొగపెళ్ళివారు వరుసలలో నిల్చుని సిరామిక్ పళ్లేలలో కావాల్సినవి వేసుకొంటున్నారు. కొందరు నిలబడీ, కొందరు కూర్చునీ ఉపవాసభంగం చేయనారంభించారు. కుమార్ తలెత్తి నా కేసి చూసి చెయ్యి ఊపాడు."మొగపెళ్లి వారి తాలూకు అయ్యుంటారు. నీకు తెలుసా?"అన్నాడు, పెదబావ లోగొంతులో. అవునన్నట్టుగా తలూపాను. బాదరాయణ సంబంధం అని లోలోపల అనుకొన్నాను. వరుడు పెళ్లి పీటలు ఎక్కబోయేముందు ఓ రెండు నిముషాలు వీలు చూసుకొని కుమార్ దంపతుల్నికృష్ణవద్దకు తీసుకు పోయాను. "ఇతను నా సహాధ్యాయుడు కుమార్!" అన్నాను. "అయ్యో తెలియకనే!? అర్ధసెంచరీలు కొట్టినా, సెంచరీలు కొట్టినా అభినందించి, పార్టీ ఇచ్చేవరకూ ప్రాణాలు కొరుక్కు తినేసేవాడు,"అన్నాడు నవ్వుతూ. అటుపైన కృష్ణ హడావుడిగా వివాహవేదిక ఎక్కాడు. వస్తూన్న అతిథులను ఆహ్వానిస్తూ, ఆహారశాలకు తీసుకు వెడ్తూ, తెలిసున్నవాళ్లని పలకరిస్తూ, అటూయిటూ నేను పెళ్లిహడవుడిలో తిరుగులాడుతున్న సమయంలో కుమార్ దంపతులు అదృశ్యమైయ్యారు. మధ్యాహ్నపు విందుసమయంలో కూడా కనబడలేదు. కృష్ణ యాదృచ్ఛికంగా వేసిన గుగ్లీ అటువంటిది మరి. అటు పనిమనుషుల ప్రవర్తననీ, ఇటు కుమార్ దంపతుల ప్రవర్తననీ అంచనాలు వేసినా, విశ్లేషణలు చేసినా పేరాలే కాదు, పేజీలు నింపుకొంటూ పోవచ్చు.

# పసుపు, పారాణి, తాంబూలం




**వేమూరి వేంకటేశ్వరరావు**

చాల రోజులబట్టి నన్ను వేధిస్తున్న ప్రశ్నలు రెండు మనస్సులో మెదిలాయి! పచ్చటి పసుపు ముద్దలో కాసింత సున్నం కలిపితే ఎర్రటి పారాణి వస్తుంది. పచ్చటి పసుపు గుండలో కాసింత సున్నం కలిపితే ఎర్రటి కుంకం వస్తుంది. ఇక్కడ జరుగుతున్న రసాయన ప్రక్రియ ఏమిటి? ఇది మొదటి ప్రశ్న. అలాగే, తమలపాకులకి సున్నం రాసి, నోట్లో పెట్టుకు నమిలితే నోరు ఎర్రబడుతుంది. ఉత్త తమలపాకులు నమిలితే నోరు ఎర్రబడదు. (అనే అనుకుంటున్నాను. ఈ అమెరికాలో ఆకుకి డాలరు చెల్లించి ప్రయోగం ఎక్కడ చెయ్యగలను?) తమలపాకులకి సున్నం రాసి, నోట్లో పెట్టుకోకుండా కల్వంలో వేసి నూరితే ఎర్రబడుతుందో లేదో కూడా తెలియదు. పసుపు కుంకంగా (పారాణిగా) మారడానికి, నోరు ఎర్రబడడానికి వెనక ఉన్న రసాయన ప్రక్రియ ఒకటేనా? ఇది రెండవ ప్రశ్న. అంటే ఏమిటన్న మాట? పసుపులో సున్నం కలిపినప్పుడు ఏదో రసాయనిక ప్రక్రియ వల్ల కొత్త రసాయనం పుట్టి ఉండవచ్చు, ఆ కొత్త రసాయనం ఎర్రగా ఉండవచ్చు. ఇదొక సాధ్యత. కాకపోతే, పసుపు కొమ్ములలో పచ్చదనంతో పాటు ఎరుపు రంగు కూడా ప్రచ్ఛన్నంగా దాగి ఉండి ఉండవచ్చు. ఈ రెండింటిలో పసుపు రంగుకి ప్రాబల్యం ఎక్కువ ఉండడం వల్ల ఎరుపు రంగు మనకి కనబడకపోయి ఉండవచ్చు. పసుపులో సున్నం కలియగానే పసుపు రంగు ప్రాబల్యం పడిపోయి అంతర్గతంగా ఉన్న ఎరుపు రంగు బయట పడుతోందేమో? ఇది మరొక సాధ్యత. నాకు ఈ అనుమానాలు రాడానికి మరొక కారణం ఉంది. తమలపాకులు ఆకుపచ్చగా ఉండడానికి కీలక కారణం పత్రహరితం (క్లోరోఫిల్). రక్తం ఎర్రగా ఉండడానికి కీలక కారణం రక్తచందురం (హిమోగ్లోబిన్). పత్రహరితం లో ఉన్న అణువుల అమరికని, రక్తచందురం లో ఉన్న అణువుల అమరికని, పక్క పక్కని పెట్టి చూస్తే ఒకే ఒక్క చిన్న తేడా కనిపిస్తుంది. పత్రహరితంలో మెగ్నీసియం అణువు ఉన్న స్థానంలో ఇనుము అణువుని ప్రతిక్షేపిస్తే ఎర్రటి రంగు ఉన్న రక్తచందురం వస్తుంది. ఇదే విధంగా సున్నంలో ఉన్న ఖటికం (కేల్సియం) అణువు



కూడా స్థానభ్రంశం చెందడం వంటిది ఏదైనా జరుగుతోందా? ఈ అనుమానాలు నివృత్తి చేసుకుందామని అంతర్జాలం మీద ఒక ప్రశ్న సంధించి వదిలేను. శ్రీమతి (ప్రొఫెసర్) మంథా భానుమతి నా అనుమానాల్ని పటాపంచలు చేస్తూ రెండు వాక్యాలలో సమాధానం చెప్పేరు. పసుపులో సున్నం కలిపినప్పుడు యానకం (medium) తన ఆమ్లత్వ తత్త్వాన్ని పోగొట్టుకుని క్షారత్వ తత్త్వం సంతరించుకుంటుంది కనుక రంగు మారుతుంది (మాటలు నావి, భావం ఆమెది) అన్నారు. వెంటనే క్లోరోఫిల్-హిమోగ్లోబిన్ దిశలో ఆలోచించడం మానేసేను కానీ ఆమె చెప్పిన వివరణ నా మట్టి బుర్రకి అవగాహన కాలేదు. మరొక సారి అడగడానికి మొహమాటపడి ఊరుకున్నాను - ఎప్పటికో ఒకప్పటికి అర్థం కాకపోతుందా అని. అప్పుడు అంతర్జాలం శక్తి అర్థం అయింది. అనుకోని దిశ నుండి నాకు కావలసిన సమాధానం దొరికింది. డెట్రాయిట్ నుండి మిడతాడ మూర్తి (ఈయన అంతర్జాల రంగంలో ఒక కంపెనీ అధినేత!) ఒక లంకె పంపించేరు. అది చదివిన తరువాత సమస్య పరిష్కారం అయిందనే అనుకుంటున్నాను. పసుపులో రెండు రంజక ద్రవ్యాలు (pigments) ఉంటాయిట: పసుపుపచ్చ రంగు కల క్సెంథోఫిల్ (Xanthophyll), ఎర్ర-నారింజ రంగులో ఉండే కేరోటిన్ (Carotene). వీటితోపాటు కొన్ని అంగికఆమ్లాలు (organic acids) కూడా ఉంటాయి. పసుపులో చిటికెడు సున్నం కలిపేసరికి ఈ ఆమ్లాలు తటస్థీకరించబడతాయి. ఈ తటస్థ వాతావరణంలో పసుపు రంగు ప్రకాశించదు; తెరచాటున ఉన్న ఎరుపు బయటకి వచ్చి ప్రకాశిస్తుంది. అదీ మూల కారణం. భానుమతి గారు ఇచ్చిన వివరణ కూడా ఇదే. మరొక్క ప్రయోగం చేసి చూడాలి. ఎర్రగా ఉన్న పారాణిలో ఒక చుక్క నిమ్మ రసం పిండితే అది మళ్లా పచ్చగా మారుతుందా? కుతూహలం ఉన్న విద్యార్థులకి ఈ ప్రయోగం వదలి పెడుతున్నాను. మా మనవడు అర్జునుడు ఇంటికి రాగానే వాడి చేత ఈ ప్రయోగం చేయించి చూస్తాను. పసుపు వంటి పచ్చని పదార్థాన్ని ఎర్రటి కుంకం రంగులోకి మార్చటానికి దంచుతున్న పసుపుకొమ్ములలో చిటికెడు సున్నం వెయ్యడం నా చిన్నప్పుడు చూసేను. మరి కుంకంలో సున్నం ఉంటే, అది ప్రతి రోజు పెట్టుకుంటూ ఉంటే, నుదురు దగ్గర చర్మం పొక్కదా? పసుపుని కుంకంగా మార్చడానికి తెల్లటి స్పటికాలు వాడడం కూడా చూసేను. కానీ ఆ స్పటికాల రసాయన తత్త్వం ఏమిటో నాకు తెలియదు. పోతే, "కుంకుమ పువ్వు" కి ఆ పేరు ఎందుకు వచ్చినట్లు? ఆ "పువ్వు"ని కుంకం చెయ్యడానికి వాడతారా? కుంకంలా ఎర్రగా ఉంటుంది కనుక దానికి ఆ పేరు వచ్చి ఉంటుందా? లేక, ఎర్రగా ఉన్న కుంకాన్ని తయారు చెయ్యడానికి వాడే రసాయన పదార్థాన్ని కూడా "కుంకుమ పువ్వు" అనే పిలుస్తారా? నిఘంటువులో వెతికితే "అంబరము, అగ్నిశిఖము, కాశ్మీరజన్మము, కాశ్మీరము, కుంకుమము, గోరసము, ఘుసృణము, జాఫరా, ధీరము, పిశునము, పీతనము, బాహ్లీకము, రక్తసరోరుహము, రక్తాంగము, లోహితచందనము, వరము, వహ్నిదీపకము, వహ్నిశిఖము, వీరశరము, సంకోచపిశునము, సంకోచము, సూర్యసంజ్ఞము" మొదలైన పర్యాయ పదాలు కనిపించేయి. ఇవన్నీ saffron కి పర్యాయ పదాలేనా? "కస్తూరీ తిలకం" అన్నారు కనుక కస్తూరిని పసుపులో కలిపితే ఎర్రగా వస్తుందా? లేక కస్తూరిని ఏకంగా బొట్టు పెట్టేసుకుంటారా? మరి తాంబూలం సంగతి? నా అనుమానం ఏమిటంటే మన నోటిలో ఉన్న లాలాజలం క్షార లక్షణం కలిగి ఉండుంటుంది. (బజారు కెళ్లి లిట్మస్ కాగితం కొని పట్రావాలి). కనుక సున్నం రాసినా, రాయకపోయినా ఆ క్షార వాతావరణంలో తమలపాకులలో నిద్రాణంగా ఉన్న కేరొటీన్ (ఉంటుందో ఉండదో నాకు తెలియదు) లేచి వచ్చి నోటిని పండిస్తుంది. మరొక "పాసిబిలిటీ" ఏమిటంటే భార్యాభర్తల మధ్య "ప్రేమ" పెరిగినప్పుడు ఇద్దరికీ నోరు బాగా ఊరి ఆ ఊటలో పడ్డ తాంబూలం బాగా పండుతుంది ... కాబోలు! (ఏదో సరదాకి రాసేను. తిట్టుకోకండి.)

# విశిష్ట వరిష్ఠ పాత్రికేయులు తిరునగరి ఉడయవర్లు



(గత సంచిక తరువాయి)


కొన్ని ప్రత్యేక సందర్భాలలో ఈయన చేసిన కవరేజ్ వేరే పత్రికకు చెందిన విలేఖరులు చేయలేక ఉద్యోగాలు ఊడగొట్టుకున్నవారు కూడా ఉన్నారు. ఆంధ్రజ్యోతిలో ప్రత్యక్షంగా, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి వంటి మరికొన్ని పత్రికలలో అనేక వార్తలు వ్యాసరూపంలో ఉడయవర్లు అనే పేరుతోనే గాక కొన్ని టి.యు. సంతోష్ వెంకటేశ్వర్లు వంటి కలంపేర్లతోకూడా వెలువరించారు.

అనేక మంది ప్రముఖుల అంతిమ శ్వాస సందర్భంగా వీరు రాసిన స్మారక వ్యాసాలను, ప్రముఖ సినీకవి, మనసుకవి ఆత్రేయ గారి పాటలోని చరణంలో' పోయినోళ్లు ఉన్నోళ్లతీపిగురుతులు ' నుండి తీపి గురుతులు శీర్షికగా తీసుకుని వ్యాసనం పుటిగా వెలువరించారు.

తీపి గురుతులు ఉడయవర్లు గారి పాత్రికేయ ప్రతిభకు అద్దం పట్టే కితాబు. తనకుఆశ్రయం కల్పించి అద్వితీయ పాత్రికేయునిగా మారడానికి మార్గం వేసిన నార్ల వారిదగ్గరనుంచి జానపదనృత్యకళా తపస్వి గోపాల్ రాజ్ భట్ దాకా పలువురువివిధరంగాలలో ప్రముఖుల జీవిత విశిష్టతల తోపాటు ఒకటి రెండు ఇతర వ్యాసాలసమాహారమైన ఈ పుస్తకం అత్యంత సాధికారిక సమాచార సంపుటి అని చెప్పవచ్చు. నండూరి, దాశరథి, నారాయణరెడ్డి,పల్లా దుర్గయ్య, బిరుదు రాజురామరాజు,జువ్వాడి గౌతమరావు, జి. రామారావు, దామోదర స్వామి, ఐ.వి. చలపతిరావు, తిరుమల




రామచంద్ర, విద్వాన్ విశ్వం,నటరాజరామకృష్ణ, కాళోజీ, పైడి జయరాజ్,టి.ఎల్. కాంతారావు, ప్రొఫె సర్ జి. రామిరెడ్డి, బోయి భీమన్న, పాకాల యశోదారెడ్డి, రావూరిభరద్వాజ, దాశరథి రంగాచార్య,గూడూరి సీతారామ, ఉత్పల సత్యనారాయణాచార్య , రాజ్ బహద్దుర్ గౌడ్ వంటి అనేకమంది జీవిత విశేషాలు తీపి గురుతులుగా మనకందించారు ఉడయవర్లుగారు. ప్రామాణికత, సంక్షిప్తత, సమగ్రతవీరి వ్యాసప్రణాళిక. ఎక్కువగా వారి అంతిమ ఘడియల సమయంలో స్మృతి సమీక్షలుగారాసినవే. లోకాలోకనం, తారాతోరణం,నిత్యనూతన కథానాయకుడు,నమస్తే-హైదరాబాద్, పత్రికారంగంలో తెలుగు ప్రముఖులు, మాడపాటి హనుమంతరావు,రావిచెట్టు రంగారావు,బూర్గుల రామకృష్ణారావు, చెవినరసింగరావు ల జీవిత చరిత్రలు,నూతి శంకర్రావు, జి.ఎన్. వరదాచార్యులగారిఆకాశవాణి కోసం చేసిన ముఖాముఖి సంభాషణల చిరుపొత్తాలు లాంటివి రచనలుఎన్నో వెలుగు చూసినాయి. వెలుగు చూడవలసిన అముద్రిత పుస్తకాలు కూడా ఉన్నాయి.




దేశభాషలందు తెలుగు లెస్స, ప్రతిభా మూర్తి పి.వి.నరసింహారావు, కాసుబ్రహ్మానందరెడ్డి శతజయంతి సంచిక, నంది అవార్డు విజేతలు, టి.వి.అవార్డు విజేతలు, బంగారు ఏనుగు ( అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాల వివరాలు), నందినాటకాలు,రాజశేఖర్ రెడ్డి, టంగుటూరి అంజయ్య,తిరుమల రామచంద్ర శతజయంతి సంచిక, కే.సి. ఆర్. ది విజనరీలీడర్, దాశరథి స్మృతి , కన్నవీ-విన్నవీ వంటి నలభైకి పైగా వలు విషయాల సంచికలుపుస్తకాలకు సంపా దకత్వం వహించిన ఘనత ఉడయవర్లు గారిది.

ఇంతేగాక నంది అవార్డులు, టి.వి.నంది అవార్డుల కమిటీ




సభ్యత్వం,చలనచిత్ర అభివృద్ధిసంస్థ,హైదరాబాదు కేంద్రం యువవాణి, ఫిలిమ్ క్రిటిక్ సంఘం, జర్నలిస్టుల సంఘం, గజెటీర్స్ సంపాదక మండలి, తెలుగు అధికార భాషా సంఘం, తెలుగు విశ్వ విద్యాలయం, తెలంగాణ సారస్వత పరిషత్తు వంటి పలు సంస్థలలో కీలక నిర్ణయాలలో ఉడయవర్లుగారి భాగస్వామ్యం కలిగి ఉండటం వారి అపారానుభవ పాటవానికి నిలువుటద్దంవంటిది.

ఉడయవర్లుగారు ఛాయచిత్రణలో కూడా నిష్ణాతులు, వీరి మూడున్నర దశాబ్దాల పాత్రికేయ జీవితంలో పాతికకు పైగా ఫోటోఫీచర్లు ప్రచురించడం దానికి తార్కాణం.

తెలుగు విశ్వవిద్యాలయం వీరి లోకాలోకనం ఉత్తమ వచన రచనగా గుర్తించి అవార్డుఇచ్చింది.

ఉత్తమ చలన చిత్ర సంబంధిత వ్యాసనంపుటిగా వీరి తారాతోరణం పుస్తకానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డు ఇచ్చింది.

అలాగే ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం "భాషా విశిష్ట పురస్కారం", తెలంగాణ భాషాసాంస్కృతిక మండలి "రాజ్ బహద్దుర్ వెంకట్రామారెడ్డి అవార్డు",


వంశీ ఆర్ట్ థియేటర్స్ "కళారత్న",శ్రుతిలయ ఆర్ట్స్ అకాడెమీ జీవిత సాఫల్య పురస్కారం,ఇండికా-కిన్నెర ఫిలిం క్రిటిక్ అవార్డు , స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ ప్రతిభా-పురస్కారం,డా.ఎం.ఎల్.నరసింహారావు ఆత్మీయ పురస్కారం,-పి.యస్.ఆర్. ఆంజనేయశాస్త్రి స్మారక ఉత్తమ పాత్రికేయులు పురస్కారం,సాంస్కృతిక బంధు సారిపల్లికొండలరావు ఫౌండేషన్ "లలితకళా పురస్కారం",వంటివి వీరిని వరించివచ్చాయి.


ఆంధ్రజ్యోతి దిన, వార పత్రికలు, జ్యోతిచిత్ర, ఆంధ్రప్రభ దినపత్రికల్లో వీరు పనిచేయడంజరిగింది. హైదరాబాదు కబుర్లు,రాజధాని లేఖ, రాజధాని సినిమా లేఖ హైదరాబాద్ సినిమా లేఖ,

కళారంగం, కళావని, కళాజ్యోతి వంటి శీర్షికలతో ఆంధ్రజ్యోతి దినపత్రికలోమూడు దశాబ్దాలకు పైగా వీరి వ్యాస పరంపర వెలుగు చూసింది.

సాంకేతిక కారణాలవల్ల కొన్ని వ్యాసాలు టి.యు.,ఉ, ఉషాదేవి-,యతీంద్ర ,సంతోష్వెంకటేశ్వర్లు,-మధు, వేణు,శారద, వాణిశ్రీ కలం పేర్లతో ప్రచురించబడ్డాయి.

వరిష్ఠ పాత్రికేయులుగా స్వర్ణోత్సవం దాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి, టి. ఉడయవర్లుగారుప్రస్తుతం శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం గౌరవ కార్యదర్శిగా, వయోధికపాత్రికేయసంఘం ఉపాధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. ఒక నిశ్శబ్ద సముద్రం. ఒకనిరంతర రచనా ప్రవాహం, అలుపెరుగని పాత్రికేయులు అన్నింటినీ మించి ఎంత ఎత్తుకుఎదిగినా ఒదిగిన స్వభావం గల వినయశీలి, నిష్కపటి, నిరాడంబర దీప్తి , నిజాయితీమనస్తత్వం గలిగిన తిరునగరి ఉడయవర్లు గారి కొండంత చరిత్రను అద్దంలో చూపటంసాధ్యం కానిదే. వారికై తమ అనుభవసారాన్ని భవిష్యత్తరాలకు మార్గదర్శనంగాపంచవలసిందిగా విన్నవించుకుంటూ ముగిస్తున్నాను.




RNI No. TELTEL/2011/39497 SEPTEMBER 2023 POSTAL NO. HSE/1043/2017-19

Date of Publication:1st September Date of Posting:8th September




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.

# కరువు కాటకాలు ఇక గతం..
# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో
# కృష్ణా జలాలకు స్వాగతం



## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్

06 కె.పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ 2.800 టీఎంసీలు

05 ఉద్దండాపూర్ రిజర్వాయర్ 16.303 టీఎంసీలు

04 కురుమూర్తిరాయ రిజర్వాయర్ 19 టీఎంసీలు

03 వెంకటాద్రి రిజర్వాయర్ 16.740 టీఎంసీలు

02 వీరాంజనేయ రిజర్వాయర్ 6.550 టీఎంసీలు

01 అంజనగిరి రిజర్వాయర్ 6.40 టీఎంసీలు

ఆరు జిల్లాల దుర్భిక్షాన్ని పారద్రోలి లక్షలాది ఎకరాలకు సాగునీటిని, కోట్లాది ప్రజలకు తాగునీటిని అందించి, తెలంగాణ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు **16, సెప్టెంబర్ 2023** న ప్రారంభించారు.







## ప్రపంచంలోనే అతి భారీ మోటార్లు

ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 31 బాహుబలి పంపులు మరియు ఒక్కొక్కటి 75 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 పంపులు

**12.30 లక్షల** ఎకరాలకు సాగునీరు | **1226 గ్రామాలకు** తాగునీరు | **ఆసియాలోనే అతి పెద్ద** సర్లిపూల్ ఏదుల పంప్ హౌస్ వద్ద

తాగునీరు: జంట నగరాలకు కలిపి 7.15 టీఎంసీలు | పరిశ్రమల వినియోగానికి 0.33 టీఎంసీలు

అనేక ఆటంకాలను అధిగమించి, అవరోధాలను ఛేదించి, కృష్ణా జలాలను పొలాలకు తరలిస్తున్న ఈ రోజు తెలంగాణకు నిజమైన పండుగ రోజు.

**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం.**

జారీ చేయువారు: స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.